





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11   సంచిక : 212   పేజీలు : 12   సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)   ప్రచురణ : విశాఖపట్నం   మంగళవారం 8 ఏప్రిల్ 2025   వెల : 5/-రూ॥

VOLUME :11   ISSUE : 212   PAGES : 12   EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )   PUBLISHED : VISAKHAPATNAM   TUE 8 APRIL 2025   PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు

- వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ తప్పనిసరి అని వెల్లడి
- ప్రజలు ప్రతి రోజు అరగంట వ్యాయామం చేయాలని సూచన
- వీలైతే ప్రాణాయామం కూడా చేయాలని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**వైద్యం, ఆరోగ్యం, ఆహారం అంశంపై సీఎం చంద్రబాబు నేడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక వ్యాధులు మన ఆహారపు అలవాట్ల కారణంగానే వస్తుంటాయని వెల్లడించారు. చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అదెలాగో కూడా చంద్రబాబు వివరించారు. "నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో ఉప్పు నెలకు 600 గ్రాముల మాత్రమే వాడాలి. వంట నూనె కూడా నెలకు 2 లీటర్లు మాత్రమే వాడాలి. చక్కెర కూడా నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది. సమతుల్యమైన డైట్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా... ఉప్పు, వంట నూనె, చక్కెర తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు. ప్రతి రోజు అరగంట పాటు వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నా. వీలైతే ప్రాణాయామం చేయాలని పిలుపునిస్తున్నా.

వివరాలు 2లో..



# వసూల్ రాజాలు

## ఈ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ప్రయివేట్ వ్యక్తులదే దందా

### ఏపిసోడ్ -1

పెన్ పవర్ ప్రత్యేకం EXCLUSIVE

- " అష్టదిగ్గందులు" చేతుల్లో మగ్గిపోతున్న జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్
- పాత రికార్డులు భద్రపరిచే గదిలోకి ప్రయివేటు వ్యక్తులు
- అత్యంత భద్రంగా ఉండాల్సిన ప్రజా ఆస్తుల వివరాలు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో...
- ప్రభుత్వ అధికారులకు ఇచ్చే పాస్‌వర్డ్ సైతం... క్రాక్ చేసిన " అష్టదిగ్గందులు"

**బ్యూరోరిపోర్ట్ పెన్‌పవర్ జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 07:** జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ప్రైవేటు వ్యక్తుల దోపిడీ రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. ఈ ఆఫీసులో గతంలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి, మరో ఏడుగురుతో కలిసి ఒక గ్రూపు ఏర్పాటు చేసుకుంది...ఇదే శాఖలో పనిచెస్తూన్న జిల్లాకు చెందిన ఓ ప్రధాన అధికారికి బంధువు కావడం తో అమె దూకుడుకు అడ్డు అదుపు లెకుండా పొతుంది. దీంతో ఎనిమిది మంది మూకుమ్మడిగా ఏ నిర్ణయం తీసుకుంటే అదే అక్కడ అమలౌతుంది... కాదు కూడదని ఏవరైనా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వెళితే... ఇక వారి సంగతి అంతే...? ఏన్నో కొర్రిలు పడి చివరకు " అష్టపదులకు " ద్వారా వారు అడిగినంత ఇచ్చి పని కానిచ్చుకోవాల్సిందే..

ఇక అసలు విషయానికి వస్తే... ఇక్కడకు ఏ అధికారి వచ్చిన ముందుగా ఆ అధికారి బలం, బలహీనతలు తెలుసుకుంటారు... అందుకు తగ్గట్టు ఆ అధికారిని వారి ఆధ్వర్యంలోకి తెచ్చుకుంటారు... ఇంకేముంది రాజుగారు తలుచుకుంటే దెబ్బలకు కొదవేముంది... అన్న చంధంగా తమ ఇష్టారీతిన "అష్టపధులు" తమ ఆస్తులను పెంచుకుంటూ పోతున్నారు. ఒక రిటైర్డ్ ఎంప్లయితో కూడి సుమారు ఎనిమిది మందికి రోజుకి 4,000/- రూపాయల జీతం ఎక్కడి నుండి వస్తుంది అనేది ఒక ప్రశ్న గా మారింది. అయితే రాజ్యం మొత్తం ఈ ప్రైవేటు వ్యక్తుల చేతిలోనే ఉంది. ఎంతో భద్రం గా ఉండవలసిన ప్రజా ఆస్తులు విషయాలు వీరు చేతిలోనే ఉంటాయి. ఎన్నో సంవత్సరాలు గల పాత రికార్డులు భద్రపరిచే రికార్డు రూములోనికి ప్రభుత్వ అధికారులకు తప్ప ఎవరికి అనుమతి లేదు, కాని ఆ రికార్డు రూముల్లో వీరు రోజూ కనిపిస్తూనే ఉంటారు, ఆ రికార్డు ను వారి వ్యక్తిగత ఫోన్ లలో ఫోటోలు తీసి వాటిని బయటకు అధిక సొమ్ములకు అమ్ముకుంటూ ధనర్జనే ధ్యేయంగా సాగిపోతున్నారు.. ఒకటేమిటి... మీకేం కావాలిస్తే అది మీ స్మార్ట్ ఫోన్ కి వచ్చేస్తుంది.. ఈసీ, సర్టిఫైడ్ కాపీ, సింగిల్ సెర్చ్, మార్కెట్ వాల్యూలు సర్టిఫికెట్ లు అన్ని క్షణల్లో వీరి ద్వారా ఎక్కువ రేట్లు వసూళ్లు చేసి ఆఫీసు సిబ్బంది ఇస్తున్నట్టు గా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గోడు వెళ్ళబుచ్చుకుంటున్నారు. ఆఫీసు లో "అష్టపధుల"కు ప్రభుత్వ కంప్యూటర్లు ఇచ్చి వాటి ముందు కూర్చోబెట్టి పని చేయించడంతో ప్రజా ఆస్తులు విషయంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఎంతుందో క్లియర్ కట్‌గా కనిపిస్తూనే ఉంది. ఆఫీసులో సీ సీ కెమెరాలు ఉన్న పై అధికారులు వీరి పై ఎందుకు చర్యలు చేపట్టటం లేదు, ప్రైవేటు వ్యక్తులు రికార్డు రూము లో ఫోటో లు తీసి సమాచారం అమ్ముకుంటున్న ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం. ఇక్కడ ప్రతి దస్తావేజుకి ఒక రేటు నిర్ణయించి గుట్టుచప్పుడు కాకుండా ప్రయివెట్ వ్యక్తులు కథ మొత్తం నడుపుతున్నాట్లు సమాచారం! 0.1 నుండి 0.5% వరకు అధిక వసూళ్లు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రతి దస్తావేజు కి ప్రైవేటు వ్యక్తులకు 100/- నుండి 500/- ముట్టజెప్పనిదే ఇక్కడ దస్తావేజు రిజిస్ట్రారు కానీ వైనం నడుస్తుంది.

**ఏపిసోడ్-2 లో**
**అష్టపదుల పేర్లు వారి ఆస్తుల చిట్టాలు, లేఖర్ల భాగోతం, సబ్ రిజిస్ట్రార్ రెండిళ్ల వ్యవహారం..? పెన్‌పవర్ పాఠకులకోసం**

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు...
## హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది

- రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య
- లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్
- చావును రాజకీయం చేసేందుకు వస్తున్నాడన్న పరిటాల సునీత



వివరాలు 2లో..

## అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ల కృషి వల్లేనని ఎంపీల వివరణ
- ఏపీ రాజధాని అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందంటున్న నేతలు
- కూటమి పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని వెల్లడి



వివరాలు 2లో..

## సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను

- బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయ నియామకాలను రద్దు చేసిన సుప్రీం
- తనను జైల్లో పెట్టినా సుప్రీం తీర్పును అంగీకరించబోనన్న మమత
- కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని వ్యాఖ్య

వివరాలు 2లో..



## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే



- వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్
- ఏపీలోని ఆక్వారంగంపైనా ప్రభావం
- ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం

వివరాలు 2లో..

# యువతకు ఉద్యోగాలు ఇవ్వండి



- ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ


**పెన్ పవర్ డెస్క్:**బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- లిక్కర్ స్కాం వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన మిథున్ రెడ్డి
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశం
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న ధర్మాసనం

వివరాలు 2లో..



# ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- భవిష్యత్తు మొత్తం 'ఏఐ'దే అన్న శ్రీధర్ బాబు
- సింగపూర్ కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ
- సింగపూర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఆరోగ్యశ్రీని వదిలించుకుంటారా? కూటమి ప్రభుత్వంపై అనుమానాలు

ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. బకాయిలు పేరుకుపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ హెల్త్ కేర్ (ఆరోగ్యశ్రీ) పథకం కింద వైద్యం చేయలేమని నెట్ వర్క్ ఆస్పత్రులు చేతులెత్తశాయి. దాదాపు రూ.3,500 కోట్లు బకాయి పెట్టడంతో తాము ఆస్పత్రులు నడపలేకపోతున్నామని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. సిబ్బందికి జీతాలు చెల్లించలేపోవడంతోపాటు శస్త్రచికిత్సలకు అవసరమైన సామగ్రిని కొనలేకపోతున్నామని చెబుతోంది. బకాయిలు చెల్లించాలని కూటమి ప్రభుత్వానికి 26 లేఖలు రాసినా దేనికీ స్పందించలేదని, ఈ పరిస్థితుల్లో బంద్ చేయడం తప్ప మరో మార్గం లేదని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ స్పష్టం చేశారు.ఆరోగ్యశ్రీ బకాయిలు పెరిగిపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ హెల్త్ కేర్ సేవలు నిలిపివేశారు. బకాయిలు విడుదల చేయకపోతే సమ్మె చేస్తామని గత నెల 7న ప్రభుత్వానికి నెట్ వర్క్ ఆస్పత్రులు లేఖ రాశాయి. కానీ, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ రోజు నుంచి సమ్మె చేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఏపీలో మొత్తం రూ.3,500 కోట్లు బకాయి పేరుకుపోయినట్లు ఆయన చెప్పారు. ఇందులో దాదాపు రూ.2,500 కోట్లు గత వైసీపీ ప్రభుత్వం చెల్లించాల్సినదేనని ఆయన వెల్లడించారు. కనీసం రూ.1,500 కోట్లు అయినా చెల్లించి ఆస్పత్రులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేదని, అందుకే సమ్మెకి దిగినట్లు చెప్పారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో రోగుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతానికి అత్యవసర వైద్యం అందిస్తున్నా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆ సేవలు కొనసాగించలేమని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తేల్చిచెబుతున్నాయి. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆస్పత్రులు నడపలేకపోతున్నామని అంటున్నారు. మందులు, శస్త్రచికిత్స పరికరాల సామగ్రి సరఫరాదారులు కూడా తమకు డెలివరీలను నిలిపివేశారని చెబుతున్నారు. 2025-26 బడ్జెట్ లో ఆరోగ్యశ్రీకి రూ.4 వేల కోట్లు కేటాయించారని, అయితే తమకు పాత బకాయే సుమారు రూ.3,500 కోట్లు ఉందని నెట్ వర్క్ ఆస్పత్రులు వాపోతున్నాయి. కేటాయించిన బడ్జెట్ ప్రకారమైనా తమకు నిధులు సర్దుబాటు చేయాలని వేడుకుంటున్నాయి.అయితే, ప్రైవేటు ఆస్పత్రులు ఎంత ఒత్తిడి చేసిన ప్రభుత్వం స్పందించకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్రం ఆరోగ్యశ్రీని వదిలించుకోవాలని చూస్తుండటమేనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ లో ఆరోగ్యశ్రీని విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్ లో తక్కువ ప్యాకేజీ రేట్లు ఉన్నాయని, దాదాపు 1500 వ్యాధులను మాత్రమే కవర్ చేస్తుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ వల్ల రోగులకు అందే వైద్యం నాణ్యత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ప్రభుత్వ తీరుపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైజింగ్ ఏపీ అని పిలుచుకుంటూ పేదలకు ప్రాథమిక వైద్యం అందించలేకపోవడంపై ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీలో రూ.3,500 కోట్లు బకాయి పేరుకుపోవడం అవమానకరంగా ఉందన్నారు. గత తొమ్మిది నెలలుగా బకాయిలు చెల్లించకపోవడం పేదల ఆరోగ్యంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని బయటపెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీని నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, బకాయిలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు...
# మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా

- మొదటి పేజీ తరువాయి

కంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక చంద్రబాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91 వేల మెజారిటీతో గెలిచా. మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు, మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం**

భారీ మెజారిటీతో గెలిపించినందునే నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చ లేకుండా ఆమోదం తెలుపుతున్నారు. రెండవ కేబినెట్ సమావేశంలోనే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి వచ్చింది. ఈ నెల 13న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నాం.

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది

పెన్ పవర్ డెస్క్:ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ రేపు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడని... ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి తమకు ఉందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నారని సునీత మండిపడ్డారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని ఆమె చెప్పారు. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్ కు సునీత సూచించారు.

గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని జగన్ పై మండిపడ్డారు. వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని అన్నారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే... రాప్తాడు ఇంఛార్జీగా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.

## ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు

- మొదటి పేజీ తరువాయి

ఇటీవల రూపొందించిన న్యూట్రిఫుల్ యాప్ కు స్కోచ్ అవార్డు లభించింది. ఈ యాప్ ను 4 లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు” అని వివరించారు. కాగా, రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, పలు రకాల జబ్బులపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చంద్రబాబు వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకలు ఉండే ఆసుపత్రులు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ సర్వే సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధుల వంటి సమస్యలు కొన్ని చోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో అధికంగా హైపర్ టెన్షన్ కనిపిస్తోందని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల కొన్ని జిల్లాల్లో మధుమేహం ఎక్కువగా ఉందని వెల్లడించారు.

## అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం తాజాగా నిధులు విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ మద్ధతుతో అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసినట్లు ప్రకటించింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధితో పాటు అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా అమరావతి అభివృద్ధికి నిధులు విడుదల చేసింది. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టులకు సైతం చేయూతనిచ్చింది.

వేల కోట్ల నిధులను ఇప్పటికే అందించింది. ఈ విషయంపై కూటమి పార్టీల ఎంపీలు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషి వల్లే రాష్ట్రానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. తాజాగా విడుదల చేసిన నిధులతో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సామాన్యులకు షాక్... భారీగా గ్యాస్ ధరల పెంపు!

పెన్ పవర్ డెస్క్:వంట గ్యాస్ ధరను పంపిణీ సంస్థలు సిలిండర్‌కు రూ.50 పెంచాయని కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సోమవారం వెల్లడించారు. జనరల్ కేటగిరీ వినియోగదారులతో పాటు ఉజ్వల పథక లబ్ధిదారులకు కూడా ఈ పెంపు వర్తిస్తుందన్నారు. రేపటి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని మంత్రి తెలిపారు.

ఈ పెంపుతో 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర సాధారణ వినియోగదారులకు రూ. 803 నుంచి రూ. 853కు, ఉజ్వల్ సిలిండర్ రూ. 503 నుంచి రూ. 553కు చేరనుంది. అటు... పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచగా, ఆ భారాన్ని చమురు కంపెనీలే భరించనున్నాయి.

## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి

- మొదటి పేజీ తరువాయి

బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

పెన్ పవర్ డెస్క్:ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. రాయచోటి కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులను కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఏపీలోని ఆక్వారంగంపై కూడా పడింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆక్వా రంగంపై అమెరికా టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నేడు కీలక సమావేశం జరిగింది. ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారులు, అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అమెరికా సుంకాలు, ఆక్వా రంగానికి ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని తిరిగి

గాడిన పెట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఆక్వా ఉత్పత్తులను సద్వినియోగం చేసుకుందాం అని సాగుదారులకు పిలుపునిచ్చారు. రైతులు, సీడ్స్ ఉత్పత్తిదారులు, నిపుణులు, ఫీడ్ తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- మొదటి పేజీ తరువాయి

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఏపీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఏపీ సీఐడీని ధర్మాసనం ఆదేశించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలలో అక్రమాలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పలువురిని నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డిని మాత్రం ఇంకా నిందితుడిగా చేర్చలేదు. అయితే, తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందనే భావనలో ఉన్న మిథున్ రెడ్డి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేశారు. అయితే, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండానే బెయిల్ ఎలా ఇవ్వగలమని హైకోర్టు తెలిపింది. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. దీంతో, మిథున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్ ను ఈరోజు విచారించిన సుప్రీంకోర్టు... తాము ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఆదేశించింది.

## వక్ఫ్ వివాదం... బీజేపీ నేత ఇంటికి నిప్పు

వక్ఫ్ సవరణ బిల్లు చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయడంతో బిల్లు చట్టంగా మారింది. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మణిపూర్ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మొహమ్మద్ అస్కర్ అలీ ఇంటిపై దాడి జరిగింది. దాదాపు 8 వేల మందితో కూడిన గుంపు ఆయన ఇంటికి నిప్పు పెట్టింది. దీంతో, ఆయనకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ దాడితో పోలీసులు అలర్ట్ అయ్యారు. అస్కర్ అలీ ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ముస్లిం సమాజానికి అస్కర్ క్షమాపణ చెప్పారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడొద్దని హెచ్చరించారు. తుపాకులు, కత్తులు, కర్రలు, రాళ్లు వంటి వస్తువులు దగ్గర ఉంచుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు.

## సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. కొత్త నియామకాలను చేపట్టాలని బెంగాల్ ప్రభుత్వానికి సూచనలు చేసింది. సుప్రీం తీర్పుపై ఉపాధ్యాయులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోనని అన్నారు. తనను జైల్లో పెట్టినా సరే... సుప్రీం తీర్పును అంగీకరించనని చెప్పారు. ఇలా మాట్లాడుతున్నందుకు కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని అన్నారు. తాను బతికున్నంత కాలం ఎవరూ ఉద్యోగం కోల్పోరని చెప్పారు. అందరి ఉద్యోగాలను కాపాడే బాధ్యత తనదని అన్నారు. తనను సవాల్ చేసే వాళ్లకు సమాధానం ఎలా చెప్పాలో తనకు తెలుసని చెప్పారు.

## శ్రీ స్వామివారి కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు కానుక

**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఏప్రిల్ 8వ తేదీన జరిగే శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణమునకు విశాఖపట్నంనకు చెందిన బోకం శ్రీనివాస్ రావు స్వామివారి కల్యాణమునకు ముత్యాల తలంబ్రాలు గాను ఒక కేజీ మంచి ముత్యాలను స్వామివారికి కానుకగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు చేతుల మీదుగా సమర్పించారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.





- ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం.
- రూ 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం.
- గిరి యువత గంజాయి జోలికి పోవద్దు.
- పర్యాటక పరంగా యువత ఉపాధి పొందాలి.
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

**డుంబ్రిగుడ,పెన్ పవర్,ఏప్రిల్ 7:**–ఏజెన్సీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. ముందుగా పెదపాడు పీవీటి జి గ్రామంలో సందర్శించారు. ఆ గ్రామస్తులు ఆయనకు దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.ఆ గ్రామస్తులతో ముఖాముఖి ద్వారా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం ,అంగన్వాడి భవనం, డ్రైనేజీ, తాగునీరు, వంతెన, సామాజిక భవనం, రచ్చబండ తోపాటు పని సమస్యలను విన్నవించగా సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఆ గ్రామస్తులు పండించిన చిరుధాన్యాల తో పాటు ఉత్పత్తులను స్టాల్స్ గా ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎంకు వివరించారు. అనంతరం అక్కడినుంచి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించి అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా పీఎం జన్మన్ పి ఎం జి ఎస్ వై ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పి ఆర్ ఆర్ టిఎస్పి పథకాల ద్వారా రూ 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామంలో రోడ్లు లేక ఆదివాసి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాలకు గురైన గర్భిణీలు ప్రసవాలు చేయించుకోవాలన్నా డోలిమోతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కష్టాలను తీర్చడానికి మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పచ్చటి అడవి తల్లికి నమ్ముకుంటే బువ్వ పెడతాదని గిరిజన ప్రాంత అభివృద్ధికి “అడవి తల్లి బాట”పేరుతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గిరిజనుల జీవనశైలి మారాలి అంటే రోడ్డు లేని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కచ్చితంగా కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం రూ 99 కోట్లు మాత్రమే రోడ్లకు ఖర్చు పెట్టారని విమర్శించారు. మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా రోడ్డు నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ మన్యం వ్యాప్తంగా సుమారు 1170 గ్రామాలకు ప్రస్తుతం రోడ్లు లేవని దశలవారీగా ఆ గ్రామాలన్నింటికీ రోడ్లు నిర్మిస్తామన్నారు. గిరిజనుల నమ్మకాన్ని కొమ్ముచేయమని, మీకు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారు. అరుకు ప్రాంతంలో టూరిజం బాగా అభివృద్ధి చెందాలి గిరి యువత కూడా టూరిజం పరంగా పెట్టుబడులు పెట్టి ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యువతకు సూచించారు. యువత గంజాయి వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయిని సామాజిక ఆర్థిక సమస్యగా చూస్తామన్నారు. ఈ జోలికి యువత వెళ్లకుండా ఉండేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వికాస్ కార్యక్రమం పేరిట అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. కాఫీ పంట సాగుతో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. మూఢనమ్మకాలను నమ్మి చట్టన్ని ఏ ఒక్కరూ చేతుల్లో తీసుకోవద్దని సూచించారు. పర్యావరణానికి, టూరిజానికి ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా చాపరాయి జలపాతంలో బ్రిడ్జి నిర్మిస్తామని రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.వచ్చే ఎన్నికల్లో మన్య ప్రాంతమంతా కూటమి పార్టీ జెండాలు రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయిందని మూడు పర్యాయాలు కూటమి ప్రభుత్వానికి అధికారమిస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. అధికారం ఇచ్చిన మీకోసం ఒళ్ళుంచి పనిచేస్తామని, మీ ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ,మాజీ మంత్రి మణికుమారి, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జిసిసి చైర్మన్ శ్రవణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దున్నదొర, ఎంపీపీ జడ్పీటీసీలు సిహెచ్ జానకమ్మ,,బి ఈశ్వరి, జిల్లా శాఖ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన విద్యార్థులు ఎందులోనూ తీసిపోరు .

- విద్యార్థుల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగంకు అభినందనలు
- జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి.

**అరకులోయ పెన్ పవర్ 7 :**గిరిజన విద్యార్థులు ఎ%శీ%దులోనూ తీసిపోరని నిరూపిస్తూ 21వేల మంది విద్యార్థులు గత ఐదు నెలలుగా యోగ సాధన చేస్తూ సోమవారం 108 సూర్య నమస్కారాలు తో ప్రపంచ రికార్డ్ సాధనకు ముందుకు రావడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఐదు మండలాలకు చెందిన సుమారు 21,850 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొనగా అందులో 13,000 పైగా బాలికలు పాల్గొనడం విశేషం అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఈ కార్యక్రమం పెట్టడం శుభ పరిమాణం అన్నారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం గూర్చి జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, గత ఐదు నెలల నుండి వసతి గృహంలోని విద్యార్థులను ఉదయం నాలుగు గంటలకే నిద్ర లేపి యోగ సాధన చేయించడం ద్వారా విద్యార్థులలో పఠనా శక్తి, ఆలోచన శక్తి, శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడిందాన్నారు. సంవత్సరం లో నాలుగైదు సార్లు ఆసుపత్రికి వెళ్లే విద్యార్థులు ఆసుపత్రికి వెళ్ల వలసిన అవసరం లేకుండా పోవడం గమనించామన్నారు. వారి అకాడమిక్ పరంగా, క్రీడా పరంగా అభివృద్ధి చెందడం గమనించామని చెప్పారు. ఇందుకు సహకరించిన పతంజలి శ్రీనివాస్, పాఠశాలల పి ఇ టి లు, ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ అధికారులకు అభినందనలు తెలిపారు.

అనంతరం శంఖం పూరించి పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 సూర్య నమస్కారలు కార్యక్రమ%శీ% ప్రారంభించారు.లండన్ ప్రపంచ రికార్డుల యూనియన్ మేనేజర్ చెన్నై నుండి ఈ ప్రపంచ రికార్డ్ గుర్తించడానికి విచ్చేసిన అలిస్ రేనాడ్ మైదానం మొత్తం కలియ తిరిగి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, ఎస్పీ అమిత్ బర్ధర్, సబ్ కలెక్టర్ సౌర్యామన్ పటేల్, ఎ ఎస్పీ ధీరజ్, ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..





- పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి
- పిజిఆర్ఎస్ లో అందిన 110 వినతులు
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ - 07 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు.

జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిష్కారంలో అర్జీలు రీఓపెన్ కారాదని కలెక్టర్ అధికారులకు తేల్చిచెప్పారు.

సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధారాణి భాగస్వామ్యమై అర్జీదారులు నుంచి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ 110 మంది
అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని,నాణ్యత గల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన వినతులను క్షుణంగా పరిశీలించి, తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేస్తే సహించబోమని పేర్కొన్నారు. కాగా సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వాటిలో కొన్ని వినతుల వివరాలు ఇలా ఉన్నాయి.

కురుపాం మండలం ఆగంగూడ గ్రామంలో 56 కుటుంబాలు తాగునీటి కోసం 3 కి.మీ.దూరంలో వేరే ప్రాంతానికి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నాయని, వేసవి కారణంగా ఆ బావి నీరు ఇంకి పోవడంతో నీరు లేక చాలా అవస్థలు పడుతున్నామని, కావున తమ గ్రామంలో బోరుబావిని మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు వినతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు.

కొఠియా గ్రామాలైన పలుగుచెన్నూరు, పట్టుచెన్నూరు,కొదమ, గంజాయిభద్ర, గ్రామాల్లోని గిరిజన విద్యార్థులకు తెలుగులో పాఠాలను బోధించడంతో అర్థం కావడం లేదని, కావున జాతపు భాష తెలిసిన ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు అర్జీని అందించారు.

పాచిపెంట మండలం మెలియా కంబూరు పంచాయతీలోని ములగపాడు, కందివలస, కాకులు మామిడి గ్రామాలకు, అలాగే కేరంగి పంచాయతీలోని వంకమామిడి, కప్పరాయి గ్రామాలకు తాగునీటి బోర్లు మంజూరు చేయాలని కోరుతూ బి.సన్యాసి కలెక్టరుకు వినతి పత్రాన్ని ఇచ్చారు.

కురుపాంలో అసంపూర్తిగా నిలిచి పోయిన కాలువలు, రహదారి పనులను పూర్తి చేసి అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు, ఇతరులు దరఖాస్తు అందజేశారు.

సర్వే నెం.48లోని తనకు చెందిన కొండపోడు భూమి ఆక్రమణకు గురైందని, కావున ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని, తన భూమిని అప్పగించాలని కోరుతూ కొమరాడ మండలం దంగభద్ర గ్రామవాసి బి.మోహనరావు ఫిర్యాదు చేశారు.

జియ్యమ్మవలస మండలం బూరి రామినాయుడువలసలో సామాజిక భవనాన్ని మంజూరుచేయాలని బి.ఆనందరావు దరఖాస్తును అందజేశారు.

కేసంగిభద్ర గిరిజన సంక్షేమ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుక్ గా పనిచేసి 2004 డిసెంబర్ 31వ తేదీన సర్వీసులో ఉంటూ మరణించారని, కావున కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగాన్ని మంజూరుచేయాలని కోరుతూ పార్వతీపురం నుంచి ఎన్.వాణికుమారి వినతి పత్రం అందించారు.

100% వైకల్యంతో మంచాన పడి ఉన్న తనకు ఎన్టీఆర్ భరోసా కింద రూ.15వేలు ఫించను మంజూరు చేయాలని వీరఘట్టం మండలం దాసుమంతాపురంకు చెందిన ఎన్.విజయకుమార్ దరఖాస్తును అందజేశారు.

మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన తేలు సంతోష్ కుమార్ కలెక్టరుకు అర్జీని ఇస్తూ, తన కుమారుడు మోక్షిత్ అంగవైకల్యం కారణంగా వైద్యం కొరకు ప్రతి నెల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, కావున తన కుమారునికి ఫించను మంజూరుచేయాలని వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో డ్వామా, ఐసీడిఎస్ పీడీలు కె.రామచంద్ర రావు, డా. టి.కనక దుర్గ, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.శ్యామల, డా. ఎస్.మన్మథరావు, డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు డా. టి.జగన్మోహనరావు,డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు బి.చంద్రశేఖర్, ఓ.ప్రభాకరరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**వంగరం పెన్ పవర్ మార్చి 7:** శ్రీ సత్య సాయి నిత్య అన్నప్రసాదం మరియు అమృత కలశం లో భాగంగా నవ జీవన ట్రస్ట్ ఆధ్వర్యంలో కొప్పరవలస గ్రామములో కొప్పరవలస-5,కొత్తవలస-1,బంగారువలస -1,మద్దివలస -4, పన్నెండు మందికి (వృద్ధులు, దివ్యంగులు, పేద మహిళలు కు )అమృత కలశం కింద ప్రతీ నెల 10%న్స్త్ర% బియ్యం, లీటర్ ఆయిల్, కంది పప్పు,, ఉప్పు, కారం, సోప్స్ మొదలయినా 9 రకాల వస్తువులు ఇవ్వడం జరుగుతుంది. ఈ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ సాదేం శ్రీరామ్మూర్తి ,స్పందన స్వచంద డైరెక్టర్. సాదేం వెంకటరమణ మరియు మద్దివలస సాయిరాం భక్తులు మరియు కొప్పరవలస సాయిరాం భక్తులు పాల్గున్నారు.

## విద్యార్థులకు బుక్స్ వితరణ



**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 7:** వంగర మండలంనీలయ్యవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులుకు రేగిడి ఆమదాలవలస మండలం కందిశ గ్రామానికి చెందిన అంబళ్ల. లవనం (సాఫ్ట్ వేర్ఇంజనీర్, బెంగళూరు )3000/రూపాయి ల విలువైన స్టేషనరీ నీలాయివలస ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు.
సోమవారం.అందించారు.
ఇటువంటి మంచి కార్యక్రమాలు పాల్గొని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విరాళాధాత లవనం నకు గ్రామస్తులు అభినందించారుఈ కార్యక్రమం లో వెల్ఫేర్ అసిస్టెంట్ కె. ఈశ్వర రావు, ఎస్ఎంసి.చైర్మన్ టోంపల శంకర్రావు, వైస్ చైర్మన్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. జయరాజు, సహోపాధ్యాయిని కె. వాసంతి, అంగన్వాడీ వర్కర్లు అశోక, లలిత తదితరులుపాల్గున్నారు.

## నేను హామీ. వంద రోజుల ఉపాధి హామీ..

- ఉపాధి హామీ పనులను నౌపడ లో ప్రారంభించిన శాంతి స్వరూప్ రెడ్డి.
- వందరోజుల పని దినం కల్పించాలని అధికారులకు విన్నపం.





**సంతబొమ్మాలి, పెన్ పవర్, ఏప్రిల్ 7.** మండలంలో, నౌపడ గ్రామంలో, గ్రామీణ ఉపాధి హామీ పనులను,టిడిపి యువ నాయకుడు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి సోమవారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రారంభించారు. నౌపడ ఓరెమడి ప్రాంతంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఆయనుంటే మాకు వంద రోజులు పని దొరుకుతుందని గ్రామస్తులు నమ్ముతున్నారు. ఈ కార్యక్రమంలో, నాయకులు మహంతి రాజు, కర్రి శంకర్, మరియు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి మంచినీరు పథకం ద్వారా కొత్త మంచినీటి బోర్. కు శంకుస్థాపన.





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 7.** హుకుంపేట పంచాయితీ, దాలి గుమ్మడి గ్రామంలో 5 లక్షలు రూపాయలు తో మంజూరు అయినా జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటి ఇంటికి మంచి నీరు సదుపాయం కల్పించుట కొరకు బోర్ నిర్మాణం పనులు కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన సర్పంచ్. సమిడ. పూర్ణిమ చేతులు మీదుగా నిర్వహించడం ద్వారా. తమ గ్రామానికి మంచి నీరు. కొరతకు. శాశ్వత పరిష్కారం చూపినందుకు. సర్పంచ్ పూర్ణిమ కు. దాలిగుమ్మడి గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో హుకుంపేట వైస్సార్సీపీ మండల్ అధ్యక్షులు అనిల్, గ్రామస్తులు తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ దూసుకుపోవాలి

**చట్టాల పై మహిళలకు అవగాహన అవసరం**

**డాక్టర్ కందుల నాగరాజు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** మహిళా రక్షణ చట్టాలపై మహిళలందరికీ పూర్తి అవగాహన అవసరమని విశాఖ దక్షిణ నియోజ కవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజుఅన్నారు.

భీమ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలోమహిళా రక్షణ చట్టాలపై , మహిళా హక్కులు, పథకాలు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భ్రూణ హత్యలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆడ, మగ సంతానం ఇద్దరిని సమానంగా చూ సినప్పుడే సమాజంలో మహిళల పట్ల చులకన భావన పోతుందన్నారు. ఆడ పిల్లలకు కుటుంబ కట్టుబాట్లు నేర్పించడం వల్ల వారిలో బెరుకు, భయం వంటివి వస్తాయన్నారు. బాలికల పట్ల సద్భావం ఏర్పడేలా పాఠశాల దశ నుంచే బాలు రకు వారి తల్లిదండ్రులు నేర్పించాలన్నా రు. అప్పుడే మహిళలపై అఘాయిత్యాలు కట్టడి అవుతాయని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, మహిళలు వాటిని విని యోగించుకుని సమాజంలో నిర్భయంగా తిర గాలన్నారు. మహిళా చట్టాలపై పూర్తి అవగా హన పెంచుకుని మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ దూసుకుపోవాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాల నివారణ, గర్భ స్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిరోధించ డం వంటి అనేక మహిళా రక్షణ చట్టాలపై అవగాహ న కల్పించారు. ఆడపిల్లలను రక్షించండి, చదివించండని అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలోఅడ్మిన్ సెక్రటరీ నళిని, వెల్ఫేర్ సెక్రటరీ మధు, మహిళ పోలీస్ రాధ వి.ఆర్.ఓ సంతోషి,హెల్త్ సెక్రటరీ కుమారి,



భీమ్ నగర్ అంగన్వాడీ సిబ్బంది ప్రవీణ్, పూతి వారి మాన్యం అంగన్వాడీ సిబ్బంది పార్వతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయినాధుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ...



**కురుపాం ,పెన్ పవర్, ఏప్రిల్ - 07,**
మండలంలోని ధర్మలక్ష్మీపురం గ్రామంలో సోమవారం నాడు జరిగిన షిరిడి సాయిరాం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. సాయినాధుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినాధుని పాదాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ఇంత పెద్ద బాబా విగ్రహం ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని, విగ్రహాన్ని చూస్తుంటే నేరుగా సాయినాథుని చూసిన అనుభూతి కలుగుతుందన్నారు. సాయిబాబా సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, నాయకులు కోలా రంజిత్ కుమార్, శ్రీను, రంజిత్ కుమార్ నాయకో, ప్రతాప్, శంకర్, తిరుపతి, స్థానిక సర్పంచ్ అడ్డాకుల మన్మథరావు, సాయి సేవకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మూగజీవులు దాహార్తిని తీర్చే నీటి తొట్టెలు



**చోడవరం పెన్ పవర్ రిపోర్టర్ ఏప్రిల్ 07:** వేసవిని దృష్టిలో ఉంచుకొని పశువులు దాహం తీర్చేందుకు నీటి తొట్టెలు ఎర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే కేఎస్ఎన్ ఎస్ రాజు గారు చెప్పారు, సోమవారం మండలం లొ దుడ్డుపాలెం గ్రామం లొ నీటి తొట్టి నిర్మాణంకు శంకుస్థాపన చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లొ భాగంగా ఈ నీటి తొట్టి నిర్మాణం జరుగుతుంది అని, మండలం లొ 9 నీటి తొట్టెలు అవసరం అని ప్రతిపాదనలు పంపాము అని ఒక్కొక్క తొట్టికి 31 వేలు రూపాయలు కేటాయించినట్లు తెలిపారు వీటిని నీటి సదుపాయం ఉన్నా గ్రామ కంటస్థలము రహదారికి పక్కని నిర్మిస్తారు అని వీటిని పాడిరైతులు వినియోగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్ గారు, ఎక్స్ జడ్పీటీసీ మత్స్య రాజుగారు,ఎంపీడీఓ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ సత్యన్నారాయణ గారు గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గున్నారు.

# బీసరిహద్దుల్లో నాటు సారా పై నవోదయం 2.0 విస్తృత దాడులు!





- నవోదయం 2.0 క్రింద నాటు సారాకు చెక్ పెట్టేందుకు ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో అంతర్రాష్ట్ర దాడి
- దాడుల్లో 11,700 లీటర్ల ఎఫ్.వాష్, 60 లీటర్ల నాటు సారా స్వాధీనం..
- జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు వెల్లడి

**కురుపాం/పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 7 :** ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లాలోని బొత్తడాపల్లి, జయకోటా, రేవటిగూడ, వేపవలస, కుట్రుబంకిడి గ్రామాల్లో జరిపిన మెరుపుదాడిలో భారీగా ఎఫ్ వాష్, నాటు సారా పట్టుబడినట్లు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు వెల్లడించారు. నాటు సారా నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కింద సోమవారం ఒడిశా రాష్ట్రంలోని పలు గ్రామాల్లో అంతర్రాష్ట్ర దాడి చేసినట్లు చెప్పారు. ఇందుకు ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ శాఖలు పూర్తి సహాయ సహకారాలు అందించి ఆపరేషన్ ను విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్లో పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖలకు చెందిన మొత్తం 71 మంది సిబ్బంది విశేషంగా పాల్గొన్నట్లు తెలిపారు.

పార్వతీపురం జిల్లా పోలీస్ శాఖ ఈ దాడిలో కీలకపాత్ర పోషించడమే కాక, ఎఫ్ వాష్ గుర్తింపు కోసం అత్యాధునికంగా డ్రోన్ సహాయాన్ని అందించడం ద్వారా ఈ ఆపరేషన్ విజయవంతంగా సాగేందుకు అమూల్యమైన తోడ్పాటు అందించిందని వివరించారు. దాడిలో మొత్తం 11,700 లీటర్ల ఎఫ్ వాష్ (ఫెర్మెంటేడ్ జగిరి వాష్) 60 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎఫ్ వాష్ ను ధ్వంసం చేశామన్నారు. ఇటువంటి దాడులను ప్రతీ పదిహేను రోజులకొకసారి ప్రణాళికతో అమలు చేస్తామని, నవోదయం 2.0 లక్ష్యాలను సాధించేందుకు దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ దాడికి సహకరించిన పార్వతీపురం ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి, ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నాటుసారా నిర్మూలనపై పూర్తి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ పోరాటంలో ప్రజల సహకారం, అవగాహన అత్యంత అవసరమని, ప్రజలు తమ ప్రాంతాల్లో నాటుసారా లేదా దాని తయారీ సంబంధిత సమాచారం ఉన్నచో, సమీప ఎక్సైజ్ స్టేషన్ లో గాని లేదా 14405 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

పార్వతీపురం,పాలకొండ, సాలూరు ప్రాంతాలకు ఒడిశా రాష్ట్రం నుంచి నాటుసారా అక్రమంగా తరలింపు జరుగుతున్న నేపథ్యంలో, ఈ దాడి ఆ ప్రవాహాన్ని అడ్డుకునే దిశగా ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఈ దాడిలో ధ్వంసం చేయబడిన, స్వాధీనం చేయబడిన నిషిద్ధ సరుకులకు బాధ్యులైన వ్యక్తులను తదుపరి విచారణలో గుర్తించి, వారిపై సంబంధిత నేరాల కింద కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. అదేవిధంగా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నిషిద్ధ నాటు సారా తయారీదారులు మరియు నల్ల బెల్లం సరఫరాదారులపై కూడా దర్యాప్తు చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జీవన్ కిషోర్ వెల్లండించారు.

పార్వతీపురం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ కె.సురేష్ ఇటువంటి అంత:రాష్ట్ర దాడులు నాటుసారా ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఎంతో అవసరమని తెలిపారు. నాటు సారా ప్రజారోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని, కావున కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు పర్యవేక్షణలో, అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జీవన్ కిషోర్, ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ శాఖ సహకారంతో ఈ ఆపరేషన్ కి నాయకత్వం వహించారు.

## బి సి కార్పొరేషన్ల రుణ మేలా



**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 07** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బడుగు,బలహీన వర్గాలకు ఆశాజ్యోతి , అపర భగీరధుడు, భారతదేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు బిసి యువ నాయకుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీసీ రుణాలు శ్రీకరం చుడుతున్నందుకు టిడిపి శ్రేణులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఏప్రిల్ 08 తేదీ న ఉదయం 11 గంటలకి గాజువాక జీవీఎంసీ జోనల్ ఆఫీసు దగ్గర బి సి కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ ఉదయం 11 గంటలకి 1, దరఖాస్తు ఫారం 3 సెట్లు ,తెల్ల రేషన్ కార్డుసెట్లు 3, ఆధార్ కార్డు-3 సెట్ లు బ్యాంక్ పాస్ బుక్ 3 సెట్లు ,పాన్ కార్డ్ 3 సెట్లు ,కుల ధ్రువీకరణ-3 సెట్లు జెరాక్స్ పత్రాలతో అభ్యర్థులు హాజరుకావాలని కోరారు .

జి వి యం సి 65,66 వార్డ్ ల బీసీ కార్పొరేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు .

# డామిట్ కథ అడ్డం తిరిగింది





- పార్టీ మారిన వైసిపి కార్పొరేటర్ల అంతర్ "మదనం"
- పరువు ప్రక్కన పెట్టి "అధికారం పైసల"కై ఆరాటం
- "అవసరం కోసం"వారిని పార్టీలోకి తీసుకున్నాము
- మీ స్థాయి పదిలం"సీనియర్లు సీనియర్లే"పార్టీ అధిష్టానం భరోసా
- ప్రజా ప్రతినిధులారా ప్రజలు గమనిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 7:**కూటమి నాయకుల ఉచ్చు లో పడిన వైసిపి కార్పొరేటర్లు పరిస్థితి చూస్తే తొందర పడ్డామా ! డిమాండ్ చేస్తున్నామా !దిగజారేమా !తెలియని అయోమయ స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం వైసీపీ పార్టీలోనే కొనసాగుతున్న కార్పొరేటర్లు పరిస్థితి బూరెలు గంపలో పడినట్టు ఉంది.వారి ఆశకు అంతే లేదు.విశ్వాసం అనే మాటకు అర్థం లేకుండా చేసి "అవిశ్వాసానికి" మొగ్గుచూపి పార్టీ మారిన వైసీపీ కార్పొరేటర్ల పరిస్థితి మనిషి ఇక్కడ మనస్సు అక్కడ.ఇది ఇలా ఉండగా మేయర్ పీఠంపై కూటమి కన్నువేసినప్పటికీ ప్రస్తుత పరిస్థితులు వైసీపీకి అనుకూలంగానే ఉన్నాయన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇరు పార్టీలు ఎవరు ప్రయత్నం వారు చేస్తున్నప్పటికీ ఒక బి సి మహిళగా ఇరు పార్టీలలో ఉన్న అదే సామాజిక వర్గానికి చెందినవారు కూడా ఇంకా మిగిలి ఉన్న తొమ్మిది నెలల కాలానికి ఇంత రాద్ధాంతం అవసరమా అన్నట్టు భావిస్తున్నారు.నిజానికి మేయర్ పీఠంపై ఒకరికి ఆశ ఉన్నప్పటికీ చిలికి చిలికి ఇరు పార్టీల ప్రతిష్ట కాపాడుకునేందుకు భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఇది ఇలా ఉండగా

వైసిపి నుండి పార్టీ మారిన కార్పొరేటర్లపై టిడిపి అధిష్టానంపై నాయకులలో తీవ్ర అసంతృప్తి ఉంది.ఇది గమనించిన అధిష్టానం పార్టీ సీనియర్లు సీనియర్లేనని పార్టీ అవసరం కోసం వారిని తీసుకున్నామని అది "గమనించాలని"సీనియర్ల స్థానం ఎప్పటికీ పదిలమేనని వారికి భరోసా ఇచ్చారు.

వైసిపి కార్పొరేటర్ అభ్యర్థులుగా టికెట్ ఇచ్చి ఆర్థికంగా అన్ని విధాల అండగా నిలిచి గెలిపించుకున్న కార్పొరేటర్లు పార్టీ మారడం పార్టీ పరంగా ఇటు ప్రజల్లోనూ తీవ్ర ఆసంతృప్తిని నెలకొంది. పార్టీ అండదండలతో నాయకులు కార్యకర్తలు గెలిపించుకున్న కార్పొరేటర్లు వారి స్వప్రయోజనాల కోసం పార్టీని నమ్ముకున్న నాయకులు కార్యకర్తలను నట్టేట ముంచడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఇటు ప్రజలు కూడా గమనిస్తున్నారు ఇంగిత జ్ఞానం లేని నాయకులను ఎన్నుకున్నది ఇందుకేనా ! పరిపాలన పక్కన పెట్టి ప్రజాసంక్షేమం పట్టని ఈ రాజకీయ ధూమ్మారంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకేనా వీరిని మనం ఎన్నుకున్నది ప్రజలు గమనించాలని ప్రజలే కోరుతున్నారు.

# అత్యంత ప్రాధాన్యతతో విచారణ చేపట్టాలి





- అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత
- ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారు లు కృషి చేయాలి.
- అత్యంత ప్రాధాన్యతతో విచారణ చేపట్టి అర్జీలు పునరావృతం కాని విధంగా అధికారు లు పరిష్కరించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం లో 447 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 7** :ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే ఓపెన్ చేసి, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉద యం కలెక్టర్ కార్యాలయ సమావేశ మంది రం లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసి న ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరి ష్కరిస్తామని భరోసా కల్పించారు.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జిల్లా జాయింట్ కలెక్ట ర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిష నర్ వర్మ వినతులు స్వీకరించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీ దా రుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వ ర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లా డి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పున రావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.అధికారులతో సమీక్ష సమావేశం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధా న్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూప డం లో అధికారుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశా రు. జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్య తతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు,ప్రతిరోజు కనీసం గంటపాటు అధికారు లు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లయితే ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో వివిధ శాఖలలో పెండిం గ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికా రులకు పలు సూచనలు చేశారు. అర్జీదారుల తో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచా రాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావు లేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ లలో ఇంకా పరిష్కారం కాని దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెసుకుని పరిష్కారానికై దిశా నిర్దేశం చేశారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరిం చి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు.వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులపై సమీక్షించి, అధికారులు ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా చూసుకో వాలని కలెక్టర్ అదేశించారు.సోమవారం నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 447 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 235 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 28, జీవీఎంసీ సంబంధించి 107 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబం ధించి 77 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# సమస్యలపై సిపిఎం వినతి

**డుంబ్రిగూడ,పెన్ పవర్,ఏప్రిల్ 7:-**మండలంలో గుంటసీమ కేంద్రంగా ప్రాథమిక కేంద్రం నిర్మించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతరాజు వినతిపత్రం అందజేశారు. హుదూద్ తుపాన్ లో కొట్టుకుపోయిన చంప పట్టి కాజ్ వేజు పునర్ నిర్మించాలని, పీవీ టీజీలకు మంజూరు చేస్తున్న పీఎం జన్మన్ గృహ నిర్మాణాల కు రూ 10 లక్షలు బిల్లులు చెల్లించాలని, నాడు నేడు ద్వారా నిర్మించిన భవనాలకు బకాయి బిల్లులు చెల్లించి పూర్తిగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. గోందివలస బిటి రోడ్డు నుంచి మొర్రిగూడ వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణంను పూర్తి చేయాలని, సొవ్వ బీటి రోడ్డు నుండి కమలబంధ రోడ్డు కూడా పూర్తిగా నిర్మించాలని, మండలంలోని నాకు నీటి సమస్య ఉన్న అన్ని గ్రామాల్లో తాగునీటి కల్పించి, అర్హులైన గిరి రైతులకు కొండపోడు పట్టాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు.


## ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెదవలస పంచాయతీ కేంద్రంలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం అని దానిని పొందటానికి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యకరమైన ప్రారంభం మరియు ఆశాజనక భవిష్యత్తు అనే నినాదం ఈ సంవత్సరం ఇవ్వటం జరిగిందని ఆరోగ్యం పై దృష్టి సారించి , మహిళల దీర్ఘకాల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పృద్విసా. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.శ్రీనివాసరావు,హెచ్వి రోజ్ గోల్డ్, మరియు పారా మెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే వల్ల వర్షం పడితే వరద నీరు ఇళ్లలోకి..

- పెదవలస గ్రామ ప్రజల ఇబ్బందులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో నేషనల్ హైవే కు ఆనుకొని ఉన్న గృహాలకు వర్షం వస్తే వరద నీరు ఇళ్లలోనికి వెళ్ళిపోతుందని ప్రజలు వాపోతున్నారు. నేషనల్ హైవే ఎత్తు పెంచడం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు నేషనల్ హైవే వారు నిర్మించిన డ్రైనేజీ లోనికి వెళ్లకుండా నీరు గృహాలలోనికి వెళ్ళిపోతుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారని వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్ మీడియాకు తెలిపారు. నేషనల్ హైవే అధికారులు స్పందించి వరద నీరు గృహాలలోనికి వెళ్లకుండా డ్రైనేజీ లోనికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని తెలిపారు. నేషనల్ హైవే అధికారులు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## తాగునీటి సమస్యలపై ఎంపీడీవో సమీక్ష మంచినీటి కమిటీలు ఏర్పాటు చేయాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రాంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివిధ పంచాయతీలలో ఉన్న మంచినీటి సమస్యల కొరకు వాటి పరిష్కారం కొరకు పంచాయతీరాజ్ ఏఈ కిముడు జ్యోతి బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షను నిర్వహించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఆదేశించారు. గ్రామాలలో మంచినీటి కమిటీలను ఏర్పాటు చేసి బ్యాంకు ఎకౌంట్లు ఓపెన్ చేయాలని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని సర్వేలను నిర్దేశిత సమయంలో పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## తాండవ పనులు వేగవంతం చేయాలి...

- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ...



**నాతవరం పెన్ పవర్ (ఏప్రిల్ 07):** తాండవ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కనక సత్యనారాయణ అన్నారు. సోమవారం తాండవాలో ఆయన అధికారులు,టిడిపి నాయకులతో కలిసి తాండవ ఎడమ కాలువ 2.21 కిలోమీటర్ల వద్ద 8.31 లక్షల తో చేపట్టనున్న బెడ్ ఎస్కోపి గేట్లు మరమ్మత్తులు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తాండవ ఎడమ కాలువ రక్షణ గోడ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వచ్చే కరీఫ్ నాటికి తాండవ కుడి, ఎడమ కాలువలు తక్షణం చేపట్టవలసిన పనులను గుర్తించి ఈ పనులకు నిధులు మంజూరు చేయాలని స్పీకర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ లు అపిరెడ్డి మాణిక్యం,శివలంక మరిడేశ్వరరావు,మాధవనగరం తెలుగుదేశం పార్టీ నాయకులు,జె. ఈ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీట గ్రామంలో భూ సర్వే కొరకు గ్రామసభ

- సుజనకోట పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్,
- ఆర్ఎస్ సర్వే భూపతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 07:** మండలంలో గల సుజనకోట పంచాయతీ, బీట గ్రామంలో ల్యాండ్ సర్వేకు సంబంధించి పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్ అధ్యక్షతన మూడవ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్, ఆర్ఎస్ సర్వేయర్ భూపతి మాట్లాడుతూ.. భూ సర్వే కి సంబంధించి డిఎల్ఆర్ ల్యాండ్ పార్సెల్ నెంబర్, విస్తీర్ణము కొరకు గ్రామసభ నిర్వహించి రిసర్వే జరిగిన నోటీసులను అందించామన్నారు. రెవిన్యూ అధికారులు అందించిన నోటీసులలో ఎవరికైనా అభ్యంతరము ఉన్న, చిన్న పొరపాట్లు ఉన్న వాటిని సరిదిద్ది అంతిమ నిర్ణయం తీసుకొనుట కొరకు కలెక్టర్ ఆఫీస్ కు పంపించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. తదుపరి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ భాస్కర్ రావు, సర్వేయర్ సదాశివ, ఉమ్మ పార్వతి, వీరయ్య, వార్డు సభ్యులు రామకృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పి ఎస్ పేట స్వాగత ముఖ ద్వారానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే %ఖ౫ా చీ౫ా% రాజు



**చోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 7:** చోడవరం మండలంలో చోడవరం పంచాయతీ శివారు పిఎస్ పేట స్వాగత ముఖ ద్వారానికి చోడవరం ఎమ్మెల్యే రాజు సోమవారం ఉదయం శంకుస్థాపన చేశారు ఎప్పటినుంచో పి ఎస్ పేట ప్రజలు ఆకాంక్ష నెరవేరింది స్థానిక పెద్దలు ప్రజలు చందాలు వేసుకొని తొమ్మిది లక్షల 50 వేలు తో నిర్మాణ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ పెదబాబు, మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావు మాస్టారు, ఎంపీటీసీ పుత్రేవు శ్యామ్, పిఎసిఎస్ అధ్యక్షులు దన్నిన వెంకటరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బొడ్డపాటి లక్ష్మణరావు, కిలపర్తి శ్రీను, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్.వి.నగర్ లో కుండపోత వర్షం

బోసిపోయిన వారపు సంత



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్ వి నగర్ లో సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో భారీ వర్షం కురిసింది. దీంతో సోమవారం సంత బోసిపోయింది. అప్పటివరకు ఎండ కాసి నిర్మలంగా ఉన్న ఆకాశం మేఘవృతం అయ్యి సంత జరిగే సమయంలో వర్షం పడటంతో వ్యాపారులు వినియోగదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

# తాగునీటి కొరత ఎక్కడా ఉండరాదు..

- శాస్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశం



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 7 :** జిల్లావ్యాప్తంగా ఎక్కడా తాగునీటి కొరత ఉండరాదని, సమస్యలు ఉన్నచోట్ల స్థానిక ఎంపీడిఓలు బాధ్యత తీసుకొని శాస్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ పత్రికలలో వచ్చిన దాహం కేకలు వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ సోమవారం తన ఛాంబరులో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీర్లు, ఎంపీడిఓలు, మునిసిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న తాగునీటి సమస్యలను పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓల దృష్టికి తీసుకురావాలని, ఎంపీడిఓలు తక్షణమే వాటిపై స్పందించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో తాగునీటి సమస్యను పరిష్కరించాలని హితవు పలికారు. జిల్లాలో తాగునీటి కొరత ఉందనే వార్తలు వినిపించరాదని స్పష్టం చేసారు. విద్యుత్ హెచ్చుతగ్గుల వలన తరచూ మోటార్లు మరమ్మతులకు గురౌతున్నాయని, అందువలన కొన్ని గ్రామాల్లో తాగునీటికి అంతరాయం కలుగుతుందని కొందరు అధికారులు కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల నుంచి రెండు, మూడు మోటార్లను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుకోవాలని, ఆయా మండలాల్లో మోటార్ల సమస్య తలెత్తిన వెంటనే వాటి స్థానంలో కొత్త మోటార్లను బిగించి నీటి సరఫరాను చేయాలన్నారు. మరమ్మతులకు గురైన మోటార్లను రిపేరు చేయించి మరలా వాటిని యధాస్థానంలో ఉంచడం ద్వారా నీటి సమస్యలు తలెత్తవని కలెక్టర్ సూచించారు. విద్యుత్ హెచ్చుతగ్గులు లేకుండా శాశ్వతంగా సమస్యను పరిష్కరించుకోవాలని తేల్చి చెప్పారు.

పాచిపెంట మండలం మిలియకంచూరు పంచాయతీలోని ములగపాడు, కందివలస, కాకులమడ గ్రామాల్లో నీరు కలుషితమై అనారోగ్యం పాలవుతున్నారని వార్తపై కలెక్టర్ మండిపడ్డారు. అలాగే సాలూరులోని డెన్సారాయిలో తాగునీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయమై కలెక్టర్ ఆరా తీసారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కావాలని కలెక్టర్ గ్రామీణ నీటిసరఫరా ఇంజనీర్లను ఆదేశించారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలుషిత నీరు ఉన్నచోట అవసరమైతే తాత్కాలికంగా 20 లీటర్ల క్యానులను తాగేందుకు మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కురుపాం, పార్వతీపురం మండలాల్లో తలెత్తిన సమస్యలపై ఆయా ఇంజనీర్లను అడిగి తెలుసుకున్న కలెక్టర్ రానున్న 48 గంటల్లోగా సమస్య పరిష్కారం కావాలని, అంతవరకు తాగునీటికి అంతరాయం లేకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటిసరఫరా ఇంజనీరింగ్ అధికారులు తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలపై స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామీణ నీటిసరఫరా ఇంజినీరింగ్.. అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వారి దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించండి...తిలక్





ఏ జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన తిలక్

**టెక్కలి,పెన్ పవర్,ఏప్రిల్ 7.** జిల్లా కలెక్టర్, టెక్కలి ఆర్డీవో గారిపై తీవ్రమైన పదజాలంతో దూషించడమే కాకుండా మూలపేట సర్పంచ్ జీరు బాబూరావును పోలీసుల సమక్షంలో చంపేస్తానని బెదిరించిన రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడు అనుచరుడు,సంతబొమ్మాళి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు పై చర్యలు తీసుకోవాలని వైయస్సార్సీపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కోరారు. సోమవారం శ్రీకాకుళం లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్,ఎస్పీ లను కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు గ్రామాల్లో గొడవలు రేపుతూ వైసిపి నాయకులను పై దాడులకు పాల్పడుతూ చంపేస్తామని బెదిరింపు చేస్తున్నారని అంతేకాకుండా అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. భీమారావు కలెక్టర్ ఆర్డీవో పై దుర్భాషణ ఆడడమే కాకుండా పోలీసుల సమక్షంలోనే మూలపేట సర్పంచ్ బాబురావు చంపేస్తామని బెదిరించారని బాబురావుకు రక్షణ కల్పించి భీమారావు పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కోటబొమ్మాలి మండలం మహాసాహెబ్ పేట లో జిరాయితి భూమి నుంచి రైతుల అనుమతి లేకుండా దౌర్జన్యంగా టిడిపి నాయకులు రహదారి నిర్మాణం చేపట్టారని నిరుపేద కుటుంబానికి చెందిన వారి భూమిపై రహదారి ఏర్పాటు చేస్తున్నారని దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ ను కోరారు. సంతబొమ్మాళి మండలం జగన్నాధపురం సర్పంచ్ రాములమ్మ పూర్వం నుంచి వున్న తన సొంత స్థలంలో వున్న కొబ్బరి చెట్లును రాజకీయ కక్షతో తొలగించారని, అంతే కాకుండా సర్పంచ్ పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. ఇంకా నియోజకవర్గంలోని పలు సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## బిసి సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఏప్రిల్ 7) :** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 11న నిర్వహించనున్న బీసీ సమరభేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నర్సీపట్నంలో ఆవిష్కరించారు. స్థానిక బియస్పి పార్టీ కార్యాలయంలో ఈ పోస్టర్‌ను నర్సీపట్నం ఇన్‌చార్జ్ బహుజన బొట్టా నాగరాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీసీల జనాభా 52 శాతం ఉంటేను, ప్రభుత్వ కులగణన ప్రకారం వారిని అన్ని రంగాల్లో విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయాల్లో న్యాయమైన రిజర్వేషన్లతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 11న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద బీఎస్పీ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బీసీ సమరభేరి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిందని గర్వపడుతూ, వాస్తవానికి వారికి చేసిందేమీ లేదని బొట్టా నాగరాజు ఆరోపించారు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, ఇప్పుడు ఆ విషయంపై కనీసం మాట్లాడటం లేదన్నారు. కులాల వారీగా జనాభా గణన చేపట్టే ఉద్దేశం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, బీసీ కులగణనతో పాటు అన్ని కులాల గణన చేపట్టి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అన్ని రంగాల్లో అమలు చేయాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ నాయకులు కొల్లి గంగాధర్, సంజీవ్, చిటికెల అప్పలనాయుడు, ఎన్. అప్పారావు, మహేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ధన సహాయం.





ఏ ఆభాగ్యులకు అండగా స్పందన ఫౌండేషన్.

**సంతబొమ్మాళి, పెన్ పవర్ ఏప్రిల్ 7.** మండలంలో బడేకుప్పన్నపేట కార్య స్థానం గా పనిచేస్తున్న కే పి స్పందన ఫౌండేషన్ నేడు సంతబొమ్మాళి మండలం కాపు గోదవలస గ్రామానికి చెందిన చెల్లూరి రవి చికిత్సకు ధన సాయం అందించింది. వీరి అమ్మ లక్ష్మి, భర్త చనిపోయిన నాటి నుండి హోటల్ లో కూలీ పని చేసుకుంటూ ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటూ వస్తుంది . జరిగిన ఆక్సిడెంట్ వల్ల కోమా లో వున్న పేషెంట్ వైద్య ఖర్చులను తక్షణ సాయం చేయుటకై స్పందన టీం శ్రీకాకుళం లోని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి 10000 అందజేసి త్వరగా కోలుకోవాలని అభిలషించారు.

ఈ కార్యక్రమం లో స్పందన ఫౌండేషన్ అధ్యక్షులు షణ్ముఖ రావు, నరసాపురం సర్పంచ్ డి భూషణరెడ్డి, కొర్రాయి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన విద్యుత్ వైర్లని మార్చాలని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 7:** చోడవరం పంచాయతీ పరిధిలో గల ఐ.టి.ఐ .కాలనీ లో విద్యుత్ వైర్లు మార్చాలని కోరుతూ సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానికులు నిరసన తెలిపారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పైన పర్యటన చేస్తున్న సందర్భంగా విద్యుత్ వైర్లు ఇంటిపై నుండి ప్రమాదకరంగా ఉన్నాయని, విద్యుత్ అధికారులకు తెలియజేసిన తూతూ మంత్రంగా పరిశీలించి నిర్వాసితుల్ని ఎస్టిమేషన్ చార్జీలు పెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో మే%శీ% ఏమి చేయలేము అన్నారు.

చార్జీలు చెల్లిస్తేనే విద్యుత్ వైర్లు మారుస్తామని విద్యుత్తు ఏ.ఈ .చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

పారిశుధ్య పనులు చేసుకుంటూ చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతా ఉంటే వాళ్ళు నివాసం ఉంటున్న ఇంటిపైన కరెంటు వైర్లు వెళ్తున్నాయని తెలియజేస్తే నిర్లక్ష్యమైన సమాధానంతో మేము ఏమీ చేయలేమని చెప్పడాన్ని భారత్ కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు తీవ్రంగా ఖండించారు. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తిగా విద్యుత్ అధికారులే బాధ్యులని

ఈ విషయాన్ని పై అధికారులు తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు జలగడుగులు అప్పలరాజు, పొట్నూరు అరుణ, గణేష్, శివ పాల్గొన్నారు.

## కోనవానిపాలెం గ్రామంలో టిడిపిసభ్యత్వ కార్డులు పంపిణీ



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 07** జి వి యం సి 74 వ వార్డు ప్రెసిడెంట్ 235 టిడిపి బూత్ ఇంచార్జ్ కోన రమణ అధ్యక్షతన గాజువాక నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పల్లా రమణ చేతుల మీదుగా తెలుగుదేశం సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు .

ఈ కార్యక్రమంలో 74 వ వార్డు ప్రెసిడెంట్ జాజులు గంగరాజు , వార్డు ఇంచార్జ్ వియ్యపు కొండబాబు , యూనిట్ ఇంచార్జ్ కోన అప్పలరాజు , బూత్ ఇంచార్జిలు నంబాల గణపతి, ఊరుకూటి శ్రీను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్వి నగర్ వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఏప్రిల్ 07:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆర్వి నగర్ పిహెచ్సి పరిధిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దినోత్సవం పురస్కరించుకొని ప్రజలందరూ ఆరోగ్యము పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని, పి.హెచ్.సి వైద్యాధికారినీ డాక్టర్ సౌమ్య అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ, అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలు, విద్యా సమాచారం, అలాగే సురక్షితమైన త్రాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పర్యావరణ పరిస్థితులు, వివక్షత నుండి స్వేచ్ఛను పొందడం కోసం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు వాటి కొరకై "ఆరోగ్యకరమైన ప్రారంభం మరియు ఆశాజనక భవిష్యత్తు" నినాదం నొక్కి చెబుతుందనీ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం పై అవగాహన కల్పించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని ఆయుష్మాన్ క్లినిక్ లలో సచివాలయ కేంద్రాలలో ఓ. ఆర్. ఎస్. జింక్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని వాటిని ప్రజలు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.హెచ్.ఈఒ. జాన్సన్, ఏఎన్ఎంలు మంగ, విజయ, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు జరిమాన



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, మరియు లక్ష రూపాయల జరిమానాను అనకాపల్లి, 10వ అదనపు జిల్లా కోర్టు విధించింది. అనకాపల్లి, క్రైమ్ నెం. 75/2018 యు/ఎస్, 307 ఐపీసీ (మార్చి 302 ఐపీసీ) కశింకోట పోలీస్ స్టేషన్, ఎస్.సి. నెం.11/2019లో నమోదైన హత్య కేసులో నిందితుడు శర్వణ్ కుమార్ గణపతి పై తీర్పు వెలువడింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కేసు వివరాలను తెలియజేశారు. 2018 జూన్ 8న నిందితుడు శర్వణ్ కుమార్ గణపతి, మృతుడు కన్నన్ మునిరాజు ఇద్దరూ కంటైనర్ లారీలో కశింకోట హైవే సమీపంలోని కాళీ ప్రసాద్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ భోజనం చేసిన తర్వాత మధ్యాహ్నం 2 గంటల సమయంలో మునిరాజు, శర్వణ్ కుమార్ కు కితకితలు పెట్టగా, శర్వణ్ కుమార్ కింద పడిపోయాడు. ఈ ఘటనపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిన తర్వాత లారీ డ్రైవర్లు వారిని విడిపించారు. అనంతరం, మునిరాజు పెట్రోల్ బంక్ సమీపంలోని గుట్టపై విశ్రమిస్తుండ గా, ఆవేశంతో శర్వణ్ కుమార్ అతనిపై కాంక్రీట్ రాయితో దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచాడు. తీవ్ర రక్తస్రావం కారణంగా మునిరాజును స్థానికులు ఎన్టీఆర్ హాస్పిటల్ తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ కి తరలించగా, జూన్ 9న మునిరాజు మరణించాడు. కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. అప్పటి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావు దర్యాప్తు పూర్తిచేసి అభియోగపత్రం దాఖలు చేశారు. 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు వాదనల అనంతరం గౌరవ న్యాయమూర్తి నందనవనం శ్రీ విద్య నిందితుడికి జీవిత ఖైదు, కఠిన కారాగార శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రంధి శ్రీనివాసరావు వాదనలు సమర్థించగా, కోర్టు తీర్పును ప్రకటించింది. జిల్లా ఎస్పీ అప్పటి దర్యాప్తు అధికారి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావుని, వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రంధి శ్రీనివాసరావుని, కేసు విచారణలో భాగమైన పోలీసు సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని అభినందించారు.

# విశాఖపట్నం పారిశ్రామిక ప్రగతికి కేంద్ర బిందు వు





- **డబు ల్ ఇంజన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతర కృషి**
- **డల్లాస్‌లో విశాఖ జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కి ఘన సన్మానం**
- **డల్లాస్, ఏప్రిల్ 7, 2025: డల్లాస్ జనసైన్యం ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**డల్లాస్ జనసైన్యం ఆధ్వర్యంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ సన్మాన కార్యక్రమం "ది మెరిడియన్" వేదికలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆదివారం సాయంత్రం 7 గంటల నుండి జరిగిన ఈ "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమానికి ఎన్డీఏ మిత్రపక్షాలైన టీడీపీ, బీజే పీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసేన వీరమహిళలు, ప్రవాసాంధ్రులు భారీగా హాజ రయ్యారు.రాష్ట్ర అభివృద్ధిపై వంశీ స్పష్టత

విశాఖ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడు తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో పయనిస్తోందన్నారు. డబ ు ల్ ఇంజన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తోందని, ప్రజలు గత ఐదేళ్ల అరాచక పాలన నుండి విముక్తి పొందారని చెప్పారు.విశాఖపట్నంయపారిశ్రామిక ప్రగతికి కేంద్ర బిందువు విశాఖపట్నం విశిష్టతను వర్ణిం చిన ఎమ్మెల్యే, పారిశ్రామిక రంగంలో వేగవం తమైన అభివృద్ధి జరుగుతోందని, పెట్టుబడుల కోసం ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించాలని కోరారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచా యతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి విభాగంలో జరు గుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఆయన వివరించారు.ప్రశ్నోత్తర సమయంలో కార్యక్రమంలో పాల్గొన్న చురుకైన జనసైనికులు ఎమ్మెల్యే వంశీ తో ప్రత్యక్షంగా సంభాషించి, పలు విషయాలపై ప్రశ్నలు అడిగి, సమాధానా లు పొందారు. ఈ సందర్భం వారు రాష్ట్రం అభివృద్ధిపై గల అవగాహనను పెంచుకునే విధంగా సాగింది.పెమ్మసాని చంద్రశేఖర్‌తో మర్యాద పూర్వక సమావేశం కార్యక్రమానంత రం వంశీ కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశే ఖర్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమా వేశం స్నేహపూరితంగా జరిగినదని సమాచారం.

డల్లాస్ జనసైన్యం టీమ్‌కు ప్రత్యేక అభినందన లు,ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చడంలో సహకరించిన డల్లాస్ జనసైన్యం స భ్యులు, వాలంటీర్లు, మరియు ప్రతి ఒక్కరికీ వం శీకృష్ణ శ్రీనివాస్ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపా రు.

## మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో
# పోటీ పడుతూ దూసుకుపోవాలి



**చట్టాల పై మహిళలకు అవగాహన అవసరం**
**డాక్టర్ కందుల నాగరాజు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**మహిళా రక్షణ చట్టాలపై మహిళలందరికీ పూర్తి అవగాహన అవసరమని విశాఖ దక్షిణ నియోజ కవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజుఅన్నారు. భీమ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలోమహిళా రక్షణ చట్టాలపై , మహిళా హక్కులు, పథకాలు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భ్రూణ హత్యలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆడ, మగ సంతానం ఇద్దరిని సమానంగా చూ సినప్పుడే సమాజంలో మహిళల పట్ల చులకన భావన పోతుందన్నారు. ఆడ పిల్లలకు కుటుంబ కట్టుబాట్లు నేర్పించడం వల్ల వారిలో బెరుకు, భయం వంటివి వస్తాయన్నారు. బాలికల పట్ల సద్భావం ఏర్పడేలా పాఠశాల దశ నుంచే బాలు రకు వారి తల్లిదండ్రులు నేర్పించాలన్నా రు. అప్పుడే మహిళలపై అఘాయిత్యాలు కట్టడి అవుతాయని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, మహిళలు వాటిని విని యోగించుకుని సమాజంలో నిర్భయంగా తిర గాలన్నారు. మహిళా చట్టాలపై పూర్తి అవగా హన పెంచుకుని మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ దూసుకుపోవాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాల నివారణ, గర్భ స్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిరోధించ డం వంటి అనేక మహిళా రక్షణ చట్టాలపై అవగాహ న కల్పించారు. ఆడపిల్లలను రక్షించండి, చదివించండని అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలోఅడ్మిన్ సెక్రటరీ నళిని, వెల్ఫైర్ సెక్రటరీ మధు, మహిళ పోలీస్ రాధ వి.ఆర్.ఓ సంతోషి,హెల్త్ సెక్రటరీ కుమారి, భీమ్ నగర్ అంగన్వాడీ సిబ్బంది ప్రవీణ్, పూతి వారి మాన్యం అంగన్వాడీ సిబ్బంది పార్వతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ డైరెక్టర్ పీఎం జన్మన్ పథకంపై సమీక్ష








**చింతపల్లి మండలంలో**
**సమిధా సింగ్ పర్యటన**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 7:**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం జన్మన్ పథకం క్రియాశీలతను సమీక్షించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ డైరెక్టర్ సమిధా సింగ్ సోమవారం చింతపల్లి మండలంలో పర్యటించారు. చింతపల్లి ఎంపీడీవో యు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజంగి పంచాయతీలోని మ్యూజియం నిర్మాణ పనులను, లంబసింగి పంచాయతీలోని జల్లూరు మెట్ట, రాజుబంద గ్రామాలలో పీఎం జన్మన్ పథకంపై ఆమె విస్తృతంగా సమీక్ష చేపట్టారు. ముందుగా ఆమె తాజంగి మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్మాణ పనుల వేగం మరియు ప్రణాళికల అమలును అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జల్లూరు మెట్ట, రాజుబంద గ్రామాల్లో పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతి, ప్రయోజనదారుల ఎంపిక ప్రక్రియపై ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లలో లబ్దిదారులతో మాట్లాడి వారి సంతృప్తి స్థాయి, ఎదురవుతున్న సమస్యలు గురించి వివరంగా తెలుసుకున్నారు. అదేవిధంగా, పెదబరడ పంచాయతీ తెరపల్లి గ్రామంలోని కాఫీ తోటలను ఆమె పరిశీలించారు. ఈ తోటలు గిరిజన కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నాయని గుర్తించి, అవసరమైన సాంకేతికత మరియు మద్దతు అందించేందుకు మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఐటీడీఏ ఏపీఓలు, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ ఇంజినీర్, జూనియర్ ఇంజినీర్‌లు పాల్గొన్నారు.

## దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ.






**గుమ్మ లక్ష్మీపురం 07, ఏప్రిల్ పెన్ పవర్.** దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ సంబంధిత వైద్య సిబ్బందితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి దుడ్డుఖల్లు గ్రామ వీధుల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన ప్రజలకు అన్నారు, అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.హెచ్ ఈ.ఓ :-సత్యరాజు, హెచ్.వి:-పెంటమ్మ, ఫార్మసిస్ట్ :- రంజిత్, మరియు స్టాఫ్ నర్స్ లు, ఎం.ఎల్.హెచ్ పి లు:- ప్రశాంత్, విజయ, రోషిని, ల్యాబ్ టెక్నీషియన్ :- రోజా, హెల్త్ అసిస్టెంట్:- గోవిందరావు, ఆశా వర్కర్లు, సిహెచ్డబ్ల్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాలో ఇప్పటికీ జమ కాకపోవడంతో ఉపాధి కూలీల ఆకలి కేకలు.



**గుమ్మలక్ష్మీపురం.కొమరాడ.ఏప్రిల్ 07: పెన్ పవర్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సంవత్సరానికి వంద రోజులు పని కలిపించాలనే లక్ష్యంతో కష్ట కాలంలో పనులేని సమయంలో పని కల్పిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లుగా. పని చేసి కూడా ఖాతాలో డబ్బులు ఇంకా జమ కాకపోవడం వలన ఉపాధి హామీ లబ్ధిదారులు అగమ్య గోచరంగా పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే గాజులుగూడ గ్రామం.కెమిసిల పంచాయతీ. కొమరాడ మండలంలో గత ఫిబ్రవరి నెల నుండి ఇప్పటికీ 90 రోజులు గడుస్తున్న ఉపాధి హామీ డబ్బులు మాత్రం ఖాతాలోకి జమ కాకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ డబ్బులు రాకపోవడంతో తమ బతుకుల్లో పండుగ వాతావరణం లేదని వాపోతున్నారు. చేతిలో చిల్లి గవ్వలేక వారి బతుకుల్లో పండుగ కలలేదని చెబుతున్నారు . కూటమి ప్రభుత్వం మాటల తప్ప చేతల్లో లేవని ఉపాధి హామీ కూలీలు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా యొక్క ఉపాధి హామీ నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నామని కూలీలు అన్నారు.

# నర్సీపట్నంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 07)** :స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో 26వ వార్డు, గచ్చపువీధిలో ఒకటి, పీవారిపాలెం 1వ వార్డు, బీసీ కాలనీ 2వ వార్డులో 8 పనులు, 28వ వార్డులో 3 పనులు మొత్తం 12 పనులకు సోమవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. వార్డులలో మహిళలు వీరికి అడుగడుగునా మంగళ హారతులతో హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ గత పాలకులు పట్టించుకోని 28వ వార్డు ప్రస్తుతం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే 28వ వార్డుకి రూ.1.8కోట్లు, ఒకటి రెండు వార్డులకు రూ.1.50 కోట్లతో 8 వర్కులకు శంకుస్థాపన చేయగలిగామని చెప్పారు. మట్టిరోడ్లకు బదులుగా అన్ని సిసి రోడ్లు, డ్రైన్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే నర్సీపట్నం మొత్తం మట్టిరోడ్డు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని తెలిపారు. రూ.4.50 కోట్లతో పెద్ద చెరువును హైదరాబాద్ ట్యాంక్బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నామని వివరించారు. టౌన్ మొత్తానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి, పోలవరంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీని పట్టించుకోలేదని, ప్రజలు వివరించిన సమస్యలను పట్టించుకోకుండా విస్మరించారని ఆరోపించారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ 26వ వార్డు కౌన్సిలర్ గా గత నాలుగేళ్లలో వీధి లైట్ వేసే స్థితి లేకపోయిందన్నారు. సొంత నిధులతో కొంత అభివృద్ధి చేశామని, చివరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. మిగిలిన అన్ని పనులు మూడు నెలల్లో పూర్తవుతాయని ఆమె స్పష్టం చేశారు. ఆసుపత్రి పోస్ట్ మార్టం గదిని మెరుగుపరిచే విషయాన్ని కమిటీ సమావేశంలో ప్రస్తావించినున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మిగిలిన అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని పథకం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తాం







- గిరిజనుల కష్టాల్లో అండగా ఉంటాం
- రూ.1005 కోట్లతో
- 1069 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- గిరిజన గ్రామాలకు అంబులెన్స్ చేరుతున్నాయి

**అరకులోయ/డుంబ్రిగూడ పెన్ పవర్ 7::** మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి గ్రామీణ అభివృద్ధి, పర్యావరణ అటవీ శాఖ మాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. సోమవారం మండలం చాపరాయి గెడ్డ నుండి కాలినడకన రెండు కిలోమీటర్లు ప్రయాణించి పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం డుంబ్రిగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్ల గురించి మళ్లీ వస్తానని చెప్పి మాట నిల బెట్టుకుని గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని అడిగిన 24 గంటల్లో రహదారుల నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరు చేశారని చెప్పారు

అడవి తల్లిని నమ్ముకుంటే బువ్వ జీవనాధారం లభిస్తుందన్నారు. ప్రకృతి అడవి మీద అపారమైన ఇష్టం ఉందని స్పష్టం చేశారు. ఏజెన్సీలో పర్యటిస్తుంటే అందమైన కాఫీ తోటలు మిరియాల పంట, కటిక జలపాతం ఆహ్లాదకరంగా ఉన్నాయన్నారు. ప్రకృతి అడవి మీద అపారమైన ఇష్టమని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి చెందితే గిరిజనుల జీవనశైలి మెరుగు పడుతుందన్నారు. గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి చాలా తేడా ఉంది అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 90 కిలోమీటర్లు రోడ్లు నిర్మాణానికి రూ 92 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలలో రూ.1005 కోట్ల వేగంతో 10 69 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఓట్లు వేయకపోయినా పివిటిజి గ్రామాల అభివృద్ధికి రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో రూ.555.61 కోట్ల వ్యయంతో 612.72 కిలోమీటర్ల రోడ్ల ను నిర్మిస్తున్నామని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.399.66 కోట్ల వ్యయంతో 471.63 కిలోమీటర్ల రహదారులను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ కింద రు 49.73 కోట్లతో 48.85 కిలోమీటర్ల రోడ్లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. 615 గ్రామాలకు రహదారి సదుపాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. డోలిమో తలకు విముక్తి కలుగుతుందని చెప్పారు. గిరిజనుల కష్టాల్లో ఉన్నప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రులతో మాట్లాడి పర్యాటక అభివృద్ధిని చేస్తామన్నారు. చాపరాయి గెడ్డ పై వంతెన నిర్మాణానికి కొంత సమయం ఇస్తే పర్యావరణానికి, టూరిజనికి ఇబ్బంది లేకుండా వంతెన నిర్మిస్తామని చెప్పారు

వంతెన నిర్మాణానికి అందమైన పరిష్కారం చూపిస్తామన్నారు. యువత టూరిజం వైపు ఆకర్షితుల అవ్వాలని చెప్పారు. గంజాయి వంటి మాద కద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఉపాది హామీ పథకంలో అనుసంధానం చేస్తూ ఏజెన్సీలో లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు చర్యలు చేపట్టా మన్నారు. నీడ తోటల పెంపకానికి సిల్వర్ ఓక్ కి ప్రత్యామ్నాయంగా పనస, మామిడి, నేరేడు మొక్కలను పెంచాలని సూచించారు. పేద పాడు గ్రామానికి 12 పనులను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. పెదపాడు పాఠశాలలో వి భాషలో మాట్లాడానని అన్నారు. గిరిజనుల దింసా నృత్యం ఆకట్టుకుందని చెప్పారు.

బస్తర్ అటవీ ప్రాంతం నుండి చెడుపులు చిల్లంగులు పెట్టేవారు వచ్చారని 9 మందిని చంపడం జరిగిందన్నారు. అటువంటి మూఢనమ్మకాలను నమ్మకూడదని ఉద్రేకానికి లోనై చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ, పోలీస్ రెవెన్యూ వైద్యారోగ్య శాఖ అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. వికాస్ కార్యక్రమాన్ని అమలు చేసి మూఢనమ్మకాలపై గిరిజనులను చైతన్యవంతం చేస్తామని చెప్పారు. చిల్లంగులు చెడుపులు చేశారని భావించకుండా మానసికంగా అనారకంగా ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు. అడవులకు , అటవీ ప్రాంతాలకు చిచ్చుపెట్టి అడవులకు మంట పెట్టడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. మూగజీవాలు , జంతువులు మృత్యువాత పడతాయని అన్నారు. మీరు ఆశీస్సులు అందించి రానున్న 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలో ఉంచాలని కోరారు. 15 సంవత్సరాలు మీ ఆశీస్సులు ఇవ్వాలని చెప్పారు. చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి సరిచేస్తున్నారని చెప్పారు.

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో 20 కోట్ల వ్యయంతో 30 మల్టీ పర్పస్ సెంటర్లను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. గిరిజన ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ అధికారులు అడ్డంకులు తొలగించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్రంలో రూ.75 కోట్ల వేగంతో 125 మల్టీపర్పస్ భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రెండోసారి ఏజెన్సీలో పర్యటించి పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామంలో స్వయంగా పర్యటించి సమస్యలు విని పరిష్కారం చేశారని అన్నారు. జిల్లాలోని 5020 గ్రామాలలో 1500 గ్రామాలకు రహదారులు సౌకర్యాలు లేవన్నారు . పూర్తిస్థాయిలో ప్రతి మారుమూల గ్రామానికి రోడ్లు నిర్మించడానికి రూ.2800 కోట్లు అవసరం ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం కింద రూ.454

మంజూరు అయ్యాయని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద రూ. 250 కోట్లతో బీటీ రోడ్లు, డబ్ల్యు బి ఎం రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు చర్యలు చేపట్టామని దానికి అవసరమైన ప్రతిపాదన పంపించగా ముఖ్యమంత్రి ఆమోదించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె సుభద్ర,ఎమ్మెల్సీ హరి ప్రసాద్ , పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, ఐటీడీఏ ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమని పటేల్, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఎంసి, బాలు నాయక్ జిసిసి చైర్మన్ కేడారి ,శ్రావణ్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ దోన్ను దొర,మాజీ మంత్రి మణికుమారి, మాజీ శాసన సభ్యురాలు గడ్డి ఈశ్వరి, డుంబ్రిగూడ ఎంపీపీ ఈశ్వరి ఎంపీటీసీ గీత, తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు మరియు దీర్ఘకాలిక వ్యాధులతోవారికి ఆదరణ.

**గూంజ్ ఆర్గనైజేషన్ సంస్థ**

**బి. కొండబాబు, వి. రమేష్.**



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 7** :వికలాంగులకు ప్రత్యేక అవసరాలు కలిగిన వారు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సైకిల్స్, పరుపులను సమకూరుస్తున్నట్లు గూంజ్ సంస్థ ప్రతినిధులు భేదర కొండబాబు, వి .రమేష్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గూంజ్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా గ్రామాల్లో రోడ్లు వేయించడం, మంచినీటి వసతిని కల్పించడం, డ్రైనేజీలు శుభ్రం చేయించడం, పంట కాలువలు తీయించటం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రతి ఏ ఏడాది జూన్ మాసంలో పండ్ల మొక్కలను పంపిణీ చేయడం, ప్రతి మూడు నెలలకు ఆహార వస్తువులను పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు తమ్మింగుల పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో 100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# ఐదుగురు జీవితాలకు కొత్త వెలుగులు నింపిన:ఆశిష్ చౌల్ సింగ్

**మరణించి కూడా చిరంజీవి అయిన యువకుడు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 7:** మరణించి కూడా ఆ యువకుడు చిరంజీవిలా జీవిస్తున్నాడు...ఆ యువకుడి కుటుంబం తీసుకున్న నిర్ణయం వలన మరో ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపారు.. చేతికి అంది వస్తున్న యువకుడు తమకు దూరం అయ్యాడు అనే తీవ్ర బాధలో కూడా వేరే కుటుంబాల్లో ఆనందం ఆకాంక్షిస్తూ వారిలోని మానవత్వాన్ని చాటుకున్న ఆ యువకుడు కుటుంబ సభ్యులనుకు అందరూ కొనియాడుతున్నారు..

కోరా పుట్ట్ ఒడిస్సాలో ఉన్నటువంటి సోనా పేడలో నివాసం ఉన్నటువంటి ఆశిష్ చౌల్ సింగ్(22) ఈ నెల ఏప్రిల్ 2 తేదీన బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాల తో విశాఖలో ఉన్నటువంటి ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యాడు.. ఆసుపత్రి వైద్య బృందం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఆ యువకుడి ఆరోగ్యం రోజురోజుకు క్షీణించింది.. దీనితో ఏప్రిల్ 7న బ్రెయిన్ డెడ్ గా వైద్య బృందం ప్రకటించింది.. ఆ తర్వాత అవయవదానం పై వైద్య బృందం యువకుడి కుటుంబ సభ్యులు, బంధువులకు అవగాహన కల్పించడంతో వారు అంగీకారం తెలిపారు.. ఈ విషయాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకొని వెళ్లారు.. ఆయన యువకుడి నుంచి అవయవాలను సేకరించేందుకు అనుమతులను జారీ చేశారు..అనంతరం 2 కిడ్నీలు (మూత్రపిండాలు), లీవర్, పాంక్రియాస్ ,స్మాల్ బౌల్ తీశారు. వాటిని జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ ఆధారంగా అవయవాలను కేటాయించారు..చనిపోతూ మరో ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అవయవ దానంపై అవగాహన కల్పించిన వైద్య బృందానికి.. అవయవ దానం కు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు అభినందించారు. అలాగే గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలను ఇతర ఆస్పత్రులకు తరలించడంలో సహకరించిన పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# హైమా నేత్రలయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి- వార్డు మెంబర్ పల్ల ప్రసాద్



**పాయకరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 8 :** హైమా నేత్రాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని 14 వ వార్డు గ్రామపంచాయతీ మెంబర్ పల్లా ప్రసాదు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక రాజీవ్ కాలనీ వద్ద ఉచితంగా హైమా కంటి ఆసుపత్రి వారు ఉచిత పరీక్షలు నిర్వహించారని సుమారు 75 మందికి కంటి పరీక్షలు చేసి అవసరం అయిన వారికి కంటి డ్రాప్స్, టాబ్లెట్స్,ఆయింట్మెంట్, ఉచితంగా అందజేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. తద్వారా హైమా నేత్రలయం వారికి రాజీవ్ నగర్ కాలనీ దుర్గ కాలనీ వాసులు అభినందనలు తెలిపారున్నారు. అవసరమైన వారు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించుకోవడానికి స్థానిక హైమా కంటి ఆసుపత్రికి వెళ్లవలసిందిగా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కసింకోట సత్తిబాబు, వార్డ్ మెంబర్ తుమ్మలపల్లి సతీష్, పల్లా బాల, సీలి పకీరు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు హాస్పిటల్ ప్రైవేట్ వాళ్ళకి ధారాధాత త్వం చాలా దుర్మార్గ మైన చర్య.



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 7. :**పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ టెండర్ రద్దుచేయాలని ఏప్రిల్ 9వ తేదీన చలో చైర్మన్ ఆఫీస్ ను జయప్రదం చేయండి189వ రోజు సిఐటి యు కార్యదర్శి కె.సత్యనారయణ అని పిలుపు నిచ్చారు, సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలు లాభాలు సంపాదిస్తున్న పోర్టు ఉద్యోగులకు ఆరోగ్యాన్ని వ్యాపారం చేయటం సమంజసం కాదు. ఈ సంవత్సరం సుమారు 800 కోట్లు లాభాలు వచ్చాయి దాంట్లో నాలుగో వాటా ఖర్చుపెట్టిన హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బందిని నియమించవచ్చు. ఈ రకంగా ఆలోచించకుండా ప్రైవేట్ వాళ్ళకి ధారాధాతత్వం చేయాలని ఆలోచించడం చాలా దుర్మార్గ మైన చర్య.పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవే టీకరణపై తీసుకున్న నిర్ణయం వెంటనే విరమించుకోవాలని డిమాం డ్ చేశారు.

ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకులు నా యుడు కేస్ కుమారు పైడ్రాజు శంకర్రావు రాఘ వులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

- మరో ఇద్దరికీ తీవ్ర గాయలు.
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 07.** మండలంలో గల దొడిపుట్టు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు దుర్ఘటనలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనం కల్వర్టు మలుపు వద్ద కొండను ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలు పాలైనట్లు ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం.. అల్లూరి జిల్లా, అరకువేలి మండలం, బొండం పంచాయతీ, రంగినిగూడ గ్రామానికి చెందిన రాంబాబు సువాబి, గణేష్ కిల్లో, గోవింద్ అను వ్యక్తులు బజాజ్ పల్సర్ ఎపి 39జె జె 6561 నెంబరు గల ద్విచక్ర వాహనంపై మండలంలోని లబ్బూరు గ్రామంలో అతని స్నేహితుని ఇంటికి ఆదివారం వచ్చారని, తిరిగి సోమవారం ఉదయం 04 గంటల సమయంలో తిరిగి వారి స్వగ్రామానికి వెళ్ళే సమయంలో దోడిపుట్ గ్రామ సమీపంలో కరండీ కుప్పకొండ వద్ద ద్విచక్ర వాహనం నడుపుతున్న సిరగం రాంబాబు అను వ్యక్తి నిర్లక్ష్యంగా స్పీడుగా అజాగ్రత్తగా బండి నడపడంతో మలుపు వద్ద వాహనం కొండని ఢీ కొట్టి సువాబి గణేష్ అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఇద్దరికీ తీవ్ర గాయాలు పాలయ్యారన్నారు. తీవ్ర గాయాలైన ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్యంద్రానికి తీసుకుని రాగా ప్రధమ చికిత్స అందించిన వైద్యులు, క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య సేవల కొరకై విశాఖ కేజిహెచ్ రెఫరల్ చేశారన్నారు. ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనపై సువాభి గణేష్ తండ్రి సువాబి సింహాచలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై రామకృష్ణ అన్నారు.

# ఎంపీపీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం స్పెషల్ డ్రైవ్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:** మండల పరిధి తిరుమాలి గ్రామంలో ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కోసం స్కూల్ ఉపాధ్యాయులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు తూము రౌతు శ్రీనివాసరావు వినూత్న పద్ధతిలో తయారుచేసిన విద్యార్థుల వెల్కమ్ ఫ్రేమ్ ఆ గ్రామంలో తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే, తిరుమాలి గ్రామం, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వచ్చే విద్యా సంవత్సరం2025-2026 కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్ పాఠశాల ఉపాధ్యాయులచే సోమవారం నిర్వహించారు. పాఠశాలలో వినూత్నమైన పద్ధతిలో విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకొనుట కోసం టి.శ్రీనివాసరావు మాస్టారు తయారుచేసిన వెల్కమ్ ఫ్రేమ్ చాలా ఆకర్షణీయంగా విద్యార్థులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో సోమవారం నాటికి సుమారు 41 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొనుటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పి బాబురావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చవలసిందిగా గ్రామ పెద్దలను ప్రజలను తల్లిదండ్రులను కోరుట జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ ప్రసాద్ బాబు, తూము రౌతు శ్రీనివాసరావు, ఏ సత్య గౌరీ, టి రాజ్యలక్ష్మి,ఆర్ రాజ్యలక్ష్మి, జి రాజ్య కళ, తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్స్ ఆదిలక్ష్మి, రామలక్ష్మి లు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు . ఉపాధ్యాయుల కృషికి గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లి తండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు.

# వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగు నీరు సమస్య లేకుండ చూడాలి






అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,అనకాపల్లి, ఏప్రిల్ 07 :** వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో త్రాగు నీరు సమస్య లేకుండ చూడాలని ముఖ్యంగా ప్రతి గ్రామ పంచాయతీ లో శత శాతం వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఎంపీడీఓలను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ నుంచి జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో గ్రామ, వార్డు సచివాల యాల ద్వారా చేపడుతున్న సర్వేలు, ఎస్. డబ్యు.పి.సి. షెడ్లు, గ్రామీణ నీటి సరఫరా, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ సర్వే, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, డ్వామా శాఖ లపై మరియు బి సి కార్పొరేషన్ యూనిట్ల మంజూరు, ఉపాధి హామీ, చలివేంద్రాలు ఏర్పాటు అంశాలపై జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వీడియో కన్ఫరన్స్ ద్వారా ఎంపిడిఓలు, మున్సిపాల్ కమిషనర్లు, పంచాయత్ రాజ్, గృహ నిర్మాణా శాఖల డి ఇ లు, జె ఇ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న సర్వే లన్నింటిని త్వరతగిన పూర్తిచేయాలని ఎంపీడీఓ లను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంకు సంబందించి పనులను, కేటాయించిన పనిదినాల తాలుక లక్ష్యాలను పూర్తిచేయ్యాలని మరియు ఉపాధికూలీలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చలివెంద్రా లు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 500 పశువుల నీటి తొట్టిలను మంజూరు చేయడం జరిగిందని, వాటి నిర్మాణాలు పూర్తిచేసి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. గిరి శిఖర గ్రామాలలో మంచినీటికి యిబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. గామాలలో పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎస్.డబ్యు.పి.సి. షెడ్లు శత శాతం వినియోగం లోనికి తీసుకురావాలన్నారు, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా చేపడు తున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిం చాలని, ప్రతిరోజు పారిశుద్యపనులను పర్యవేక్షణ చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. పశు సంవర్ధక శాఖ కు సంబందించిన గోకులం షెడ్లు లను త్వరతగతిన పూర్తి చెయ్యాలన్నారు. గృహనిర్మాణం కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సహాయం లబ్దిదారుల ఖాతాలలో ఇప్పటికే జమచేయడం జరిగిందని, మిగిలిన లబ్దిదారుల ఖాతాలకు నగదు జామచేసి ఇండ్ల నిర్మాణాల ను త్వరగా పూర్తిచేయా లని గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 11 జరగ బోయే జ్యోతిరావు పులే జయంతి ని పూరస్క రించుకొని అదే రోజున బి సి కార్పొరేషన్ ద్వారా 400 యూనిట్లను మంజూరు చేసి లబ్దిదారు లకు అందజేయుటకు తగిన ఏర్పాట్లు చెయ్యా లని బి సి కార్పొరేషన్ కార్యనిర్వహణ డైరెక్టర్ పెంటోజీ రావు ను ఆదేశించారు ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతి అధికారి శిరీషా రాణి, జడ్పీ సి ఈ ఓ నారాయణ మూర్తి, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, డ్వామా పి డి పి పూర్ణిమ దేవి, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ ఎ.ఎస్ ఎ. రామస్వామి, డి పి అర్పీ జిల్లా కో ఆర్డినేటర్ క నాగ లక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల కార్యనిర్వహణ డైరెక్టర్ పెంటోజీ రావు, ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, పంచాయత్ రాజ్ డి ఇ లు, జె ఇ లు తదితరులు పాల్గొ న్నా రు.

# ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా విద్యార్థిలకు పుస్తకాలు పంపిణీ





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** జిల్లా పరిషత్ హై స్కూల్, గోపాలపట్నంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు చేతులు మిదిగా విద్యార్థిలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థాయిలో విజయం సాధించి మన ప్రాంతానికి , జిల్లాకు పేరు, ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, స్కూల్ సిబ్బంది మరియు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 42 ఫిర్యాదులు







దివ్యాంగుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 42 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు మొదలైన సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. కోటవురట్ల మండలం, ఎండపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు గుడివాడ వరలక్ష్మి, కుమార్, వెంకట్ ల ఫిర్యాదుపై ప్రత్యేకంగా స్పందించిన జిల్లా ఎస్పీ గారు, నేరుగా వారి వద్దకే వెళ్లి సమస్యలు విన్నారు. కోటవురట్ల మండలం, అన్నవరం గ్రామానికి చెందిన నిందితుడు నక్క మాణిక్యం, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసి రూ.10,50,000/- కాజేశాడని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్పీ గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో, జిల్లా ఎస్పీ గారు స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

# బెహరా కాలేజీలో ఆరోగ్య దినోత్సవము కార్యక్రమం






**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నరవ బెహర విద్యాసంస్థల సెక్రటరి డా. బెహర చైతన్య ఆదేశాలతో నరవ గ్రామంలో ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియచేయడమే దీని ప్రాముఖ్యతని, బెహర కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డా. హిందుమతి అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025 సంవత్సరానికి ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు అనే అంశంతో ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఆమే అన్నారు. దీనిలో భాగంగా నరవ, చంద్రనగర్ గ్రామాల్లో ఉన్న పబ్లిక్ హెల్త్ సెంటర్లలో కళాశాల అధ్యాపకులు, విద్యార్దులు అవగాహన కల్పించారు. మహిళల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని శిశువుల ఆరోగ్యం పై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వలని వివరించారు. అనంతరం రోగులకు పళ్ళు, ఫలహారాలు అందజేశారు. ఈ




సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్దులకు పోస్టర్ ప్రజెంటేషన్ పై పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ వరలక్ష్మి , అనూష, నీరజ, విద్యారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

డాక్టర్ చప్పిడి



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 7 :**ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఆహారం నియమాలు పాటించాలని వెనకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మధుమేహ, రక్త పోటు పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సంస్థ 1950 నుంచి ప్రతి సంవత్సరం ఈ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఆహారపు అలవాట్లు వ్యాయామము తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని అలాగే ఎక్కువగా స్థూలకాయం వచ్చే అవకాశాలు మన భారతీయుల్లో ఎక్కువగా ఉంటుంది వచ్చే 20 ఏళ్లలో భారతీయుల్లో సుమారు 40 కోట్ల మంది స్థూలకాయం బారిన పడే అవకాశం ఉంది కారణం మనం తినే జంక్ ఫుడ్స్ అయితేనే వ్యాయామ రహితంగా మనం ఉండటం అయితేనే ఇలా అనేక రకాల అజాగ్రత్త వల్ల అనారోగ్యానికి గురవుతాము అందుచేత ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని తద్వారా రక్త పోటు అలాగే గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో కోశాధికారి పద్మావతి, భవాని దుర్గ నాగమణి అనంత్, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకొని కమ్యూనిటీ హాలు వినియోగంలోకి తేవాలి

దోకుబుర్ర భద్రం ఆధ్వర్యంలో ఏడిసి కి వినతి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 7 :**24 వ డివిజన్ జగన్నాధపురం బాపూజీ నగర్ నందు నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాల్ విద్యుత్ మీటర్ ఏర్పాటుచేయాలని దోకుబుర్ర భద్రం విజ్ఞప్తి చేసారు.అదేవిధంగా నగరపాలక సంస్థ జనరల్ నిధులతో నిర్మాణం చేసిన కమిటీహాల్ బిల్లులు మంజూరు కొరకు గతంలో రెండు పర్యాయములు జిల్లా కలెక్టర్,కమిషనర్ లను కలసి విజ్ఞాపనా పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.దయచేసి తమ అభ్యర్ధనలను పరిగణనలోకి తీసుకుని సదరు బిల్డింగ్ తాలూకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకొని ఆ ప్రాంత ప్రజలు కమ్యూనిటీ హాలు ఉపయోగించేలా చేయాలని దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్యవేదిక అధ్యక్షులు భద్రం మాస్టారు, ఉపాధ్యక్షుడు నందిక వీరబాబు సోమవారం జరిగిన నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఎడిసి సుధాకర్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

## 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులకు పునరావాస కాలనీ వెళ్లే నాటికి ప్యాకేజీ ఇవ్వాలి



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 7.** పోలవరం ప్రాజెక్టు వలన 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం 2022 సంవత్సరాని ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండని యువతి,యువకులు పరిహారానికి అనర్హులు అనడం సమంజసం కాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బోర్రయ్య పార్టీ సమావేశంలో అన్నారు.

సిపిఎం పార్టీ మండల సమావేశం మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నాడు నిర్వహించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మాట్లాడుతూ ప్రయారిటీ గ్రామాల్లో గ్రామసభలు పెట్టి కటాఫ్ డేటు అంటూ నిర్వాసితులను గందరగోళపరచడం సరికాదన్నారు.పునరావాస కాలనీలకు వెళ్లే నాటికి 18 సంవత్సరాల నిండిన యువతి,యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను సముచిత స్థానం కూటమి ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఆర్ అండ్ ఆర్ గ్రామాన్ని యూనిట్ గా చేయకుండా సగభాగం ముంపులో ఉందని పిడిఎఫ్ లో ప్రకటించడం అంటే మిగిలి ఉన్న గ్రామాన్ని అన్యాయం చేయడమేనని అన్నారు.ఎంతవరకు నిర్వాసితులను తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న పనులను మానుకోవాలని హితవు పలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,నానుపల్లి వెంకటేశ్వరావు,తాళ్లూరి శ్రీనివాసరావు,సుబ్బయ్య,ఆవుల మురళీకృష్ణ,పాయం సత్యనారాయణ,మడెం బాబు,తెల్లం తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి కళ్యాణానికి సర్వం సిద్ధం







**కార్యనిర్వాహణ అధికారి కె.సుబ్బారావు**

**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కల్యాణం అత్యంత వైభవంగా జరగనుంది సింహాచలంలో కొలువుదీరిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి వార్షిక కళ్యాణం మహోత్సవాన్ని మంగళవారం 8 వ తేదీ చైత్ర శుద్ధ ఏకాదశి రోజున అంగరంగ వైభవంగా జరుగును. ఈ కార్యక్రమానికి నాందిగా సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానాచార్యులు డాక్టర్ టి పి రాజగోపాల్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు ఇంజనీరింగ్ అధికారులు తో కలిసి రథసారథి లక్ష్మణ్ రావు వారి యొక్క సిబ్బందితో రథం సిద్ధం చేశారు .

నేడుసింహగిరిపై స్వామి వారి వార్షిక కళ్యాణం ఉత్తర రాజగోపురం నకు ఎదురుగా గల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసే భారీ వేదిక మీద పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారము వైదికులు శాస్త్రోక్తముగా ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తారు గోవిందరాజు స్వామి శ్రీదేవి భూదేవిల ఉత్సవ మూర్తులను శోభయమానముగా అలంకరించి వేదికపై అధిష్ఠంపచేసి విష్వక్సేన పూజ పుణ్యా వచనము యజ్ఞోపవీతాధారణ జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ తలంబరాలు తదార ఘటాలు ఈ ఉత్సవంలో భక్తులకు ఆనందాన్ని కల్పిస్తాయి అంతకుముందు కొట్నాల ఉత్సవము ద్వారా వీధుల్లో రథోత్సవాన్ని నిర్వహిస్తారు

ఈ రథోత్సవానికి దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు ఆలయ కార్యనిర్వహణాధికారి కె .సుబ్బారావు స్థానాచార్యులు శ్రీ మాన్ టీ పి రాజగోపాల్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు ఇతర అధికారులు వైదిక పెద్దలు పెద్ద ఎత్తున భక్తులు ఈ కళ్యాణములో పాలుపంచుకుంటారు. ఈ సందర్భంగా భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తారని ఈవో కె సుబ్బారావు తెలియజేశారు. ముఖ్యముగా స్వామి వారి కళ్యాణము తిలకించే భక్తుల కోసం ఎదుర్కోలు ఉత్సవం, రథోత్సవం, శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తులు వీక్షించుటకు వివిధ ప్రదేశాల్లో ఎల్ ఈ డి స్క్రీన్ లను ఏర్పాటు చేయుట,

ఎదుర్కోలు ఉత్సవము జోడు



భద్రములు వద్ద జరుగును ఎదురెదురుగా శ్రీ స్వామివారికి అమ్మవార్లకు విడివిడిగా వేదికలు ఏర్పాటు చేయడం జరిగింది ఉత్సవము రాత్రి 6:30 నుండి 7:30 వరకు జరుగును .రథోత్సవము ఎదురు సన్నహోత్సవం పూర్తయిన పిదప స్వామివారి అలంకరణ పూర్తి చేసుకుని రాత్రి 8:30 నుండి సాంప్రదాయ పద్ధతిన రథోత్సవమును ప్రారంభమగును .

రథోత్సవంలో పాల్గొనే భక్తులు బారికెడల వెలుపల నుండి మాత్రమే స్వామి వారి రథోత్సవాన్ని వీక్షించవలెను ,భక్తులు ఈ విషయాన్ని గమనించి దేవస్థానం వారికి పోలీసు వారికి సహకరించవలసిందిగా ఆలయ ఈవో కోరారు.

భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవం తిలకించుటకు అధిక సంఖ్యలో విచ్చేయుదురు కావున భక్తుల సౌకర్యార్థము వివిధ ప్రదేశాల్లో చలువ పందిర్లు ఏర్పాటు చేయడమైనది. భక్తుల సౌకర్యార్థము కొండపై మజ్జిగ సదుపాయం ఏర్పాటు చేయడమైనది. స్వామివారి వార్షిక కళ్యాణం సందర్భంగా కళ్యాణం రోజున భక్తుల సౌకర్యార్థము ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 5000 మందికి సహపంక్తి భోజనము ఏర్పాటు చేయబడును మరియు రాత్రి 5,000 మందికి స్వీటు తో స్వామివారి పెళ్లి భోజనము ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో తెలియజేశారు శ్రీ స్వామివారి కల్యాణం రోజున భక్తులను కొండ దిగువ నుండి కొండపైకి , కొండపైనుండి కొండ క్రింద కు తీసుకొని వెళ్ళుటకు కళ్యాణం పూర్తయి రాత్రి సుమారు ఒంటిగంట వరకు నిరంతరము దేవస్థానం బస్సులు అందుబాటులో ఉంటాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు

భక్తులకు ఎక్కడ ఏ అసౌకర్యం కలగకుండా మంచినీటి సదుపాయం మెడికల్ క్యాంపులు అంబులెన్స్ ఏర్పాటు చేయడమైనది ముఖ్యంగా మీడియా వెహికల్స్ శ్రీ స్వామివారి ఎదుర్కోలు ఉత్సవము, రథోత్సవం ,మరియు కళ్యాణ మహోత్సవము కవరేజ్ కొరకు వచ్చు మీడియా వెహికల్స్ ముందుగా వచ్చి జోడుభద్రముల వద్ద పార్కింగ్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరము భక్తులకు ప్రసాదం కౌంటర్ల వద్ద సుమారు 8 కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు ముత్యంతో కూడిన తలంబ్రాలు పంచబడును.

తేది. 08-04-2025, మంగళవారం, ఉ? 4-00 గం.లకు సుప్రభాత సేవ, ఆరాధన, విశేష హొమములు, బాలభోగము, బలిహరణం, మంగళాశాసనం

ఉ.7-30 గం.లకు :దర్శనములు

ఉ.11-30 గం.ఎల నుండి మ? 12-30 గం?ల వరకు మహా రాజభోగము (దర్శనములు నిలుపుదల చేయబడును) మ. 2-30 గం.ల నుండి మ. 3-00 గం

ల వరకు మధ్యాహ్న విరామం. మ.3-00 గం.ల నుండి మ. 3-30గం.ల వరకు: కొట్నాల ఉత్సవం

సా.4-00 గం.ల నుండి రా.6-30గం.ల వరకు

: ఆరాధనం, విశేష హొమములు, గ్రామ బలిహరణం, ధ్వజారోహణం రా.6-30 గం.ల నుండి రా.7-30 గం.ల వరకు : ఎదురు సన్నాహ మహోత్సవం, బంగారు తోళిక్కినియాన్ పై తిరువీధి సేవ, ముత్యాల పల్లకిలో అమ్మవార్ల సేవ రా.7-30 గం.ల నుండి రా.8-00 గం.ల వరకు : రథంపై శ్రీ స్వామివారి అలంకరణం, రా.8-15 గం.ల నుండి రా.9-30 గం.ల వరకు : రథోత్సవం రా. 8-30 గం.ల నుండి మ.10-00 గం.ల వరకు దర్శనములు రా.10-00 గం.ల నుండి మ. 10-30 గం.ల వరకు: కళ్యాణ వేదికపై శ్రీ స్వామివారి అలంకరణం 10-30 : శ్రీ స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవము ప్రారంభం కావున భక్తులు స్వామివారి కల్యాణ వేడుకలో పాల్గొని స్వామివారి కృపకు ప్రాత్రులు కాగలరని ఆలయ ఈవో కె.సుబ్బారావు తెలియజేశారు.



## నల్ల బెల్లం నియంత్రణ నోటీసులు జారీ

**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్7:** మండల కేంద్రమైన అడ్డతీగల లో సారానిషేధం అధికారి సోమవారం విశ్రాంతి ఉద్యోగుల భవనం వద్ద కిరాణా దుకాణదారులతో నవోదయం 2.0 సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నాగరాహుల్ మాట్లాడుతూ ఐదు కేజీలు మించి నల్ల బెల్లం,తెల్లబెల్లం అమ్మడానికి వీలు లేదు అని తెలిపారు. ఎవరైనా సారా అమ్ముతూ లేదా తయారు చేస్తూ పట్టుబడిన వారి నుండి బెల్లం ఎక్కడ నుండి కొనుగోలు చేశారని తెలుసుకుని,వారిపై బైండోవర్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. బెల్లం డీలర్ల తప్పనిసరిగా అనుమతి పత్రం కలిగి ఉండాలని అనుమతి పత్రం లేకుండా బెల్లం కొనుగోలు చేయరాదని, 4000 కింటాలకు మించి నిల్వ చేసుకోకూడదాని తెలిపారు.ఎవరైనా నల్ల బెల్లం మరియు



బెల్లం ఎక్కువ మోతాదులో అమ్మకాలు జరిగినచో, మాకు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మరియు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సన్యాసిరావు. కిరాణా వర్తక సంఘాలు వారు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవం పై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సూపరింటెండెంట్ డాక్టర్ టి.ప్రణీత్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ పి.ఆర్.ఎస్.జి వర్మ సోమవారం ఏ ఎన్ ఎం లు, ఆశావర్కర్లు, మహిళలు మరియు గర్భిణీ స్త్రీలకు సాధారణ పురుడు కోసం అవగాహన కల్పించారు. సాధారణ పురుడు జరగడానికి చేయాల్సిన వ్యాయామాలు మరియు పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ పాటించాల్సిన ఆహార అలవాట్లు, ఆపరేషన్ కంటే సాధారణ పురుడు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సాధారణ పురుడు సులువుగా జరగాలంటే గర్భిణీ స్త్రీలు ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం పది నిముషాలు పాటు నడవాలని, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని మరియు ముఖ్యంగా మలబద్ధకం లేకుండా చూసుకోవాలి డాక్టర్ వర్మ తెలిపారు.

## జగ్గంపేట అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో సోమవారం అన్నదానం నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన మహా టీవీ రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం సందర్భంగా ఆయన ఆర్థిక సహాయం అందించారు. ఈ అన్నా క్యాంటీన్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, కోడూరి రమేష్,




గారపాటి మధు, కృష్ణమోహన్, పుర్రె వీరబాబు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జగ్గంపేట సెంటర్ లో ద్విచక్ర వాహనదారులను నిలిపి హెల్మెట్ ధారణ పై వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోతే జరిగే నష్టాలను వివరించారు. అలాగే పెరిగిన చలాన్ల కోసం వారికి తెలియజేశారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకుంటే ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాపాయం తప్పుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు, ట్రైనింగ్ డిఎస్పి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏ పిఓ పలు మండలాల్లో సుడిగాలి పర్యటన..

**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 7 :** మంజూరైన అంగనవాడి భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం అడ్డతీగల మండలంలో ప్రాజెక్ట్ అధికారి పర్యటించారు. అడ్డతీగల మండలం గొండోలు పంచాయితీ,పరిధిలోని చేనుపాకలు గ్రామంలో నూతనముగా నిర్మిస్తున్న అంగనవాడి భవన పనులను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కట్టా. సింహాచలం మాట్లాడుతూ గంగవరం మండలంలో కొమర గొంది గ్రామంలో అదేవిధంగా అడ్డతీగల మండలంలోని చేను పాకలు గ్రామంలో నూతన అంగనవాడి భవనాలు నీతి అయోగ్ ద్వారా ఒక్కొక్క అంగన్వాడి భవనానికి 12 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందని,అదేవిధంగా జూన్ నెల నాటికి భవన పనులు పూర్తి చేయాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి నూతన అంగన్వాడి భవనాలు విద్యార్థులకు ఉపయోగపడాలని ఆయన అన్నారు. అదేవిధంగా అడ్డతీగల గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలను అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఆశ్రమం పాఠశాలలో ప్రతిరోజు మెనూ ప్రకారం ఏ ఆహార పదార్థాలు పెడుతున్నది ఆరా తీశారు, అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యా బోధన ఏ విధంగా సాగుతుందన్నది ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సెలవులు అనంతరం ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మంచి భవిష్యత్తు ఉండే విధంగా లక్ష్య సాధన పెట్టుకోవాలని, ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు సెలవులకు వెళ్లిన తర్వాత ప్రతిరోజు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు ప్రతిరోజు చదువుకోవాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కమలదళంలో కోల్డ్ వార్



**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** "రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం". ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది. ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది.

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్. బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు. కిషన్‌రెడ్డి మెతక లీడర్ అని.. ఆయన అధ్యక్షుడిగా ఉంటే తెలంగాణలో బీజేపీ బలపడే ఛాన్సే లేదని గతంలోనే రాజాసింగ్ రచ్చ చేశారు. తాజాగా, అధ్యక్ష మార్పు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజాసింగ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. బండి సంజయ్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్స్ పాస్ చేస్తున్నారు. అటు, కిషన్‌రెడ్డి మాత్రం ఈటల రాజేందర్‌కు కిరీటం కట్టబెట్టాలని గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇలాంటి సందర్భంలో కిషన్‌రెడ్డిని రాజాసింగ్ కార్నర్ చేస్తుండటం.. రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు అంటూ బండి సంజయ్ అతన్ని పొగుడుతుండటంతో.. కాషాయ దళంలో కలకలం నెలకొంది.

# సిటలో ఆగని డ్రగ్స్ దందా



**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌కు ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. దాంతో.. డ్రగ్స్ చైన్ లింకులకు బ్రేకులు వేసే పనిలో పడ్డారు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, పోలీసులు.. డ్రగ్స్ సప్లయ్ చైన్‌లో నైజీరియన్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి.. వారికి చెక్ పెట్టారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును విదేశాలకు హవాలా మార్గంలో పంపిస్తున్న గ్యాంగ్కు చెందిన ముగ్గురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.12.5 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.. ఈ ముఠాపై గత మూడు నెలలకుపైగా నిఘా పెట్టినట్లు వెల్లడించారు. డ్రగ్స్ తీసుకున్నాక చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించామని, వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు. టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.. డ్రగ్స్ ముఠా సభ్యులు ఆ యువతికి రూ.50,000 ఇచ్చినట్లు వెల్లడించారు. వారితోనే డైరక్ట్ డీల్ చేసి.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. ఈ డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయన్నారు. గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించామని, భారత్‌తో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నామన్నారు. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారని, అమెరికా యువతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గుర్తించామని శాండిల్య తెలిపారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్, అమెరికా, నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా మొదట భారత్‌కు పంపిస్తారని, ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారని తెలిపారు. డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయని, మన దేశంలో చాలా తక్కువ తయారవుతున్నట్లు సందీప్ శాండిల్య వివరించారు దేశంలోనే తొలిసారి డ్రగ్స్ విక్రయాలు, డబ్బుల పంపిణీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ రూపేష్ తెలిపారు. ఇండియాతో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారన్నారు. అయితే.. అమెరికా అధికారులకు చిక్కకుండా భారత్‌లోని అకౌంట్లకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులు ఇండియాకు డబ్బులు పంపి.. ఇక్కడి నుంచి నైజీరియాకి పేమెంట్లు చేస్తున్నట్లు గుర్తించామన్నారు

# అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

**అదిలాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్?లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు. 'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను.

అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు.

వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ %-% ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్‌కు 60 రూట్స్ (10%) ఆపరేషన్‌లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్ నమ్మకం కలిగించలేకపోతున్నారా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ రాజకీయ పార్టీకైనా కూడా అధినాయకులే ప్రాణ వాయువుగా ఉంటారు. గతంలో అయితే పార్టీ సిద్ధాంతాల మీద పార్టీలు నడిచేవి. ఆ తరువాత కాలం నుంచి నాయకుల ఆకర్షణే పార్టీకి పెట్టుబడిగా మారుతోంది. మరీ ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలలో ఇదే రకమైన తీరు ఉంది. గెలిస్తే అధినాయకుడిని చూపించే గెలవాలి. ఓడినా అలాగే జరుగుతుంది. ఏపీలో చూస్తే పార్టీలు అనే కంటే వ్యక్తుల మీదనే రాజకీయం సాగుతోంది. చంద్రబాబు కావాలా జగన్ కావాలా అన్న దాని మీదనే ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే వైసీపీలో జగన్ అత్యంత ఆకర్షణ కలిగిన నాయకుడు. ఆయనను చూసే జనాలు ఓట్లు వేస్తారు. ఆ సంగతి తెలిసిందే. అయితే 2014లో లేని సమస్యలు వైసీపీకి 2024లో రావడం జరుగుతోంది. ఆనాడూ పార్టీ ఓటమి పాలు అయింది. కానీ అప్పుడు నూటికి తొంబై శాతం పైగా నాయకులు పార్టీని వెన్నంటి ఉన్నారు. కానీ ఇపుడు చూస్తే అలా కాదు అత్యధికులు పార్టీ గేటు దాటేస్తున్నారు. ఇలా ఎందువల్ల అంటే దానికి కారణాలు ఎవరికి వారుగా చెప్పుకున్నా వైసీపీ ఎన్నడూ లేనంతగా ఘోరంగా ఓటమి పాలు కావడం అన్నది కళ్ళ ముందు ఉంది. గడచిన పది నెలల కాలంలో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు అయితే తీసుకోలేదు అని అంటున్నారు. ఇక జగన్ జనంలోకి రాకపోవడం కూడా అతి పెద్ద మైనస్ గా మారుతోంది. జగన్ గతంలో అంటే 2014లో అయితే ఓటమి వెంటనే ప్రజలలోకి వచ్చేశారు. పర్యటనలు చేస్తూ అటు నాయకులకూ ఇటు క్యాడర్ కి హుషార్ తెచ్చేవారు. కానీ ఈసారి మాత్రం అలా జరగడం లేదు. ఆయన ఏ వ్యూహం ప్రకారం అలా చేస్తున్నారో తెలియడం లేదు కానీ పార్టీ చూస్తే స్తబ్దుగా ఉంది. దాంతో ఈ పార్టీలో ఉండలేక నేతలు ఎవరికి వారు జారుకుంటున్నారు. వైసీపీకి జనాదరణ లేదు అన్న ఆలోచనతో కూడా కొందరు చేస్తున్నారు. జగన్ ఈ విధంగానే ఉంటారని ఆయన బయటకు రారు అని భావించి కూడా మరికొందరు చేస్తున్నట్లుగా ఉంది.

ఇక క్యాడర్ లీడర్ ఉత్సాహం లేకపోగా ఎందుకొచ్చిన ఇబ్బంది అని కూడా వైసీపీ శిబిరం నుంచి పక్కకు తప్పుకుంటున్నట్లుగా ఉంది. అయితే ఏ పార్టీ అయినా జనంలోకి వెళ్ళాలి. బలం చూపించుకోవాలి. అపుడే నాయకులు అయినా మరెవరు అయినా పార్టీలో కొనసాగుతారు. భారీ ఓటమి తరువాత వైసీపీ పరిస్థితి ఏమిటి అన్నది ఎవరికీ తెలియదు. జగన్ అయితే తాము మళ్ళీ 2029లో అధికారంలోకి వస్తామని నిబ్బరంగా ఉన్నారు. ఆయనకు ఉన్న నిబ్బరం క్యాడర్ కి లీడర్ కి లేదు. దానిని వారిలో నింపాలీ అంటే జగన్ బయటకు రావాలి. ఆయన జనంలోకి వెళ్తే వారి నుంచి వచ్చే ప్రజా స్పదనను నాయకులు గమనిస్తారు. అపుడే వారు పార్టీలో ఉండేందుకు మొగ్గు చూపిస్తారు. అలా కాకుండా మనకు బలం ఉంది అని అధినాయకత్వం అనుకున్నా అది నాయకులకు చెప్పినా వారు దానిని ఎంత మేరకు పట్టించుకుంటారు అన్నదే చర్చగా ఉంది. మరో వైపు చూస్తే వైసీపీలోని ఈ స్తబ్దతను చూసి ప్రత్యర్ధి అయిన కూటమి పార్టీలు వారిని ఆకట్టుకుంటున్నాయి. నాలుగేళ్ళకు పైగా అధికారం చేతిలో ఉండడంతో వారిని తమ వైపు తిప్పుకుంటున్నాయి. ఈ తరహా వలసలకు అడ్డుకట్ట వేయాలంటే జగన్ జనంలోకి రావాలని అంటున్నారు. తాను ఎంచుకున్న ముహూర్తం నాడే వస్తామని ఆయన అనుకుంటే కనుక అప్పటికి పార్టీలో ఎంతమంది మిగులుతారు అన్నది కూడా చర్చగానే ఉంటుందని అంటున్నారు. ఏది ఏమైనా ఒక్కసారి వెనక్కి వెళ్ళి చూస్తే 2919లో ఓటమి చెందగానే టీడీపీ అధినేత చంద్రబాబు జనంలోకి వెళ్ళారు. అలా పార్టీని నిలబెట్టుకున్నారు. అదే తీరున వైసీపీ కూడా ప్రజల వద్దకే వెళ్ళాలి అని అంటున్నారు. జగన్ ఒక్కసారి ప్రజలలోకి వస్తే మొత్తం సీన్ మారుతుందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ అది జరగడమే ఆలస్యం అవుతోంది. ఇంతలో ఎవరికి వారు సర్దుకుంటున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు వైసీపీ హైకమాండ్ తగిన యాక్షన్ ప్లాన్ తో ముందుకు రావాలని అంతా కోరుతున్నారు.

## ఒంటిమిట్టలో మంత్రుల బృందం పర్యటన

**కడప: పెన్ పవర్:** ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సందర్శించింది. ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 11న సీఎం చంద్రబాబు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో సోమవారం ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పలువురు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్సీయూ భూములు

## ప్రభుత్వ తీరును తప్పు పట్టిన ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్: పెన్ పవర్:** కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రేవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్టూడెంట్స్ అసోసియేషన్ , అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ , ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 400 ఎకరాల భూమి వేలం అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉండే యూనివర్సిటీని బుల్డోజర్లతో యుద్ధవాతావరణం నెలకొల్పారన్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని... కానీ జీవవైవిధ్యాన్ని నాశనం చేసేలా ప్రకృతిని ధ్వంసం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్ లను పరిగణలోకి తీసుకుని , ఆ భూమిని యూనివర్సిటీ కు అప్పగించాలని ఆర్ కృష్ణయ్య కోరారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్వీన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గర్భవతిగా ఉన్న భార్యను . తీవ్ర గాయాలతో చావు బ్రతుకుల మధ్య నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దంపతులు పొందుతున్న హఫీజ్ పెట్ లో నివాసం ఉంటున్నారు.

# పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు

**విజయవాడ: పెన్ పవర్:** ఏపీ పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా, వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే, ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందని అన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే, ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారింది. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యింది. వైద్య సేవలను విస్తృత పరుస్తామని.. వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండని అన్నారు. ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత మీదే అని తెలుసుకోండి. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవండి. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా, అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోండి. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# 75 మ్యాచ్‌లకు ఒకసారి ఆడతాడు.. స్టార్ ఆటగాడిని హేలీ తోకచుక్కతో పోల్చిన సంజయ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్ వెల్ ఐపీఎల్ లో తన పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఒక్క మెరుపు ఇన్నింగ్స్ కూడా లేకపోగా ప్రతి ఇన్నింగ్స్ లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. రెండో మ్యాచ్ లో బ్యాటింగ్ ఆడే అవకాశం రాకపోగా మూడో మ్యాచ్ లో ఒక సిక్స్, మూడు ఫోర్లతో పర్వాలేదనిపించాడు.

ఐపీఎల్ లో మ్యాక్స్ వెల్ తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించక చాలా కాలమే అయింది. స్టార్ ఆటగాడిగా ప్రతి మ్యాచ్ లో ప్లేయింగ్ 11 లో చోటు కల్పించినా తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాడు. ఈ ఆసీస్ స్టార్ ఆటగాడి ప్రదర్శనను కామెంటేటర్, భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ దారుణంగా విమర్శించాడు. ప్రస్తుతం జరుగుతున్నా ఐపీఎల్ లో మ్యాక్స్ వెల్ ఇంకా తన ఆటను నిరూపించుకోలేదని చెప్పిన మంజ్రేకర్ అతని బ్యాటింగ్ ను 75 సంవత్సరాలకు ఒకసారి కనిపించే 'హాలీస్ కామెట్'తో పోల్చాడు.

"హేలీ తోకచుక్క సూర్యుని చుట్టూ తిరుగుతుంది. ప్రతి 75 సంవత్సరాలకు ఒకసారి భూమి నుండి కనిపిస్తుంది. అదేవిధంగా గ్లెన్ మ్యాక్స్ వెల్ 75 మ్యాచ్ ల్లో ఒక మంచి ఇన్నింగ్స్ మాత్రమే ఆడతాడు. హేలీ తోక చుక్క చివరిసారిగా 1986లో కనిపించింది. ఇది మళ్ళీ 2061లో కనిపిస్తుంది. బ్యాటింగ్‌లో మ్యాక్స్ వెల్ విషయంలో కూడా ఇదే పరిస్థితి. మ్యాక్స్ వెల్ క్రికెట్ లో హేలీ తోకచుక్క" అని మంజ్రేకర్ జియోహాట్‌స్టార్‌లో అన్నారు. పక్కనే ఉన్న నవజ్యోత్ సింగ్ సిద్ధూ.. మంజ్రేకర్‌తో విభేదించాడు. మాక్స్‌వెల్ ప్రతి 25 మ్యాచ్ లలో ఒకసారి రాణిస్తాడని చెప్పుకొచ్చాడు.

మ్యాక్స్ వెల్ ఇదే ప్రదర్శన కొనసాగితే అతను తుది జట్టులో చోటు సంపాదించుకోవడం కూడా కష్టంగా కనిపిస్తుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో బెంగళూరు తరపున అట్టర్ ఫ్లాప్ షో చేశాడు. మొత్తం 9 ఇన్నింగ్స్ ల్లో 52 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. వీటిలో నాలుగు డకౌట్స్ ఉన్నాయి. స్టార్ ప్లేయర్ అని వరుస అవకాశాలు ఇస్తుంటే ఒక్క మ్యాచ్ లో కూడా ప్రభావం చూపించలేకపోయాడు. బ్యాటింగ్ ఇలా వచ్చి అలా వెళ్ళాడు. పట్టుమని పది బంతులు ఆడకుండా కనీసం రెండంకెల స్కోర్ చేయకుండానే పెవిలియన్ కు చేరుతున్నాడు. రూ. 11 కోట్ల భారీ ధరకు దక్కించుకున్న ఆర్సీబీ నిరాశ తప్పలేదు.

# చాలా రోజులు ఆ బాధ నుంచి బయటకు రాలేకపోయాను: మహమ్మద్ సిరాజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ అదరగొడుతున్నాడు. ప్రతి మ్యాచ్ లో వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న ఈ హైదరాబాదీ పేసర్.. నాలుగు మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల లిస్ట్ లో రెండో స్థానంలో ఉన్నాడు. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ తరపున అట్టర్ ఫ్లాప్ అయిన సిరాజ్.. ఈ సీజన్ లో మాత్రం దుమ్ములేపుతున్నాడు. ఆదివారం (ఏప్రిల్ 6) గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో నాలుగు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. సొంతగడ్డపై రైజర్స్ ఆటను ఆస్వాదించాలని ఆశించిన ఫ్యాన్స్‌ను మహ్మద్ సిరాజ్ (4/17) నిరాశకు గురి చేశాడు. గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్న సిరాజ్ లీగ్‌లో కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో విజృంభించిన వేళ రైజర్స్ హిట్టర్లంతా మరోసారి ఫ్లాపయ్యారు. సిరాజ్ విజృంభణతో ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత సిరాజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను తప్పించడంపై పరోక్షంగా అసంతృప్తి వ్యాఖ్యలు చేశాడు. సిరాజ్ మాట్లాడుతూ.. " ఛాంపియన్స్ ట్రోఫీలో చోటు దక్కనందుకు నేను జీర్ణించుకోలేకపోయాను. కానీ ఆ తర్వాత నా బౌలింగ్, ఫిట్ నెస్ పై దృష్టి పెట్టాను. నా బలహీనతలను తెలుసుకొని నెట్స్ లో తీవ్రంగా శ్రమించాను. నేను ఇప్పుడు నా బౌలింగ్ ను ఆస్వాదిస్తున్నాను. భారత జట్టుకు ఎంపిక కాకపోయినా.. ఐపీఎల్ లో రాణించేందుకు సిద్ధంగా ఉన్నాను. ఆర్సీబీ జట్టు తరపున 7 ఏళ్ళ ఆడాను. ఆ జట్టుకు ప్రత్యర్థిగా ఆడడం ఎమోషనల్ కు గురి చేసింది. హైదరాబాద్ లో ఆడడం ఎల్లప్పుడూ ప్రత్యేకమే". అని సిరాజ్ అన్నాడు.

ఫిబ్రవరి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో సిరాజ్ స్థానం దక్కించుకోవడంలో విఫలమయ్యాడు. భారత సెలక్టర్లు ప్రకటించిన 15 మంది స్క్వాడ్ లో సిరాజ్ పై వేటు పడింది. ఖచ్చితంగా ప్లేయింగ్ 11 లో ఉంటాడన్న సిరాజ్ కనీసం స్క్వాడ్ లో కూడా ఎంపిక చేయలేదు. సిరాజ్ ను పక్కన పెట్టడానికి కారణం లేకపోలేదు. భారత జట్టులో గత ఏడాది కాలంగా వరుస అవకాశాలు దక్కించుకున్నప్పటికీ తన అత్యున్నత ప్రదర్శన ఇవ్వలేకపోవడమే ఇందుకు కారణం అని తెలుస్తుంది. అనుభవం దృష్ట్యా సిరాజ్ ను ఎంపిక చేయాల్సిందని చాలా మంది తమ అభిప్రాయాన్ని తెలిపారు.

# ఇషాంత్‌కు దెబ్బ మీద దెబ్బ.. గుజరాత్ పేసర్‌కు భారీ జరిమానా విధించిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18లో భాగంగా ఆదివారం (ఏప్రిల్ 6) సన్ రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచులో ధారాళంగా పరుగులు సమర్పించుకున్న జీటీ పేసర్ ఇషాంత్ శర్మకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఈ మ్యాచులో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినం దుకు ఇషాంత్ శర్మకు మ్యాచ్ ఫీజులో రూ.25 లక్షల జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మరో రెండు డీమెరిట్ పాయింట్లు వస్తే ఇషాంత్ శర్మపై ఒక మ్యాచ్ నిషేధం పడే అశకాశం ఉంది. ఇషాంత్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడని బీసీసీఐ స్పష్టం చేసింది. దుస్తుల్ని కానీ, గ్రౌండ్ ఈక్విప్మెంట్ పట్ల కానీ అమర్యాదరకంగా ప్రవర్తిస్తే ఐపీఎల్ ప్రవర్తనా నియామావళిలోని 2.2 ప్రకారం లెవల్ 1 కింద ఫైన్ విధిస్తారు. లెవల్ 1 నేరాన్ని ఇషాంత్ శర్మ అంగీకరించడంతో.. మ్యాచ్ రెఫరీ నిర్ణయం ప్రకారం జరిమానా విధించినట్లు బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్?లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచులో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అతిథ్య ఎస్ఆర్?హెచ్?ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. అయితే.. గుజరాత్ మ్యాచ్ గెలిసినప్పటికీ జీటీ సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ చెత్త ప్రదర్శన చేశాడు. నాలుగు ఓవర్లు వేసిన ఇషాంత్ ఒక్క వికెట్ తీయకుండా 53 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచులో ఎస్ఆర్?హెచ్ మొత్తం 152 పరుగులు చేస్తే.. ఇందులో ఒక్క ఇషాంత్ శర్మనే 53 పరుగులు ఇవ్వడం గమనార్హం. తన బౌలింగ్?ను ఎస్ఆర్?హెచ్ చితకబాదటంతో ఇషాంత్ తీవ్ర అసహనానికి గురై గ్రౌండ్లో నిబంధనలు ఉల్లంఘించాడు. అప్పటికే పరుగులు ఎక్కువ ఇచ్చానని బాధలో ఉన్నా ఇషాంత్?కు.. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించడంతో బీసీసీఐ ఫైన్ వేసి మరో షాక్ ఇచ్చింది.



అనిఖా సురేంద్రన్ గ్రేస్ మరియు గాంభీర్యంతో వర్ధమాన తార

# అఖిల్ కోసం ఈ టైటిల్ సరైనదేనా?



ఏదైనా సినిమాకి టైటిల్ అత్యంత కీలకమైనది. టైటిల్ సగం జనాల్ని థియేటర్లకు లాగుతుంది. అది ఒక్కటీ కనెక్టయితే సగం సక్సెసైనట్టే. కానీ కొన్నిసార్లు టైటిల్ అనుకున్న విధంగా కుదరకపోతే దర్శకనిర్మాతలు మల్లగుల్లాలు పడాల్సి ఉంటుంది. అఖిల్ తదుపరి సినిమా టైటిల్ విషయంలో అలాంటి చిక్కులేవీ లేవు. దర్శకనిర్మాతలు చాలా పకడ్బందీగా ఎంపిక చేసారని తెలుస్తోంది. అక్కినేని అఖిల్ నటిస్తున్న తదుపరి చిత్రానికి - లెనిన్- అనే టైటిల్ వినిపిస్తోంది. అయితే దీనిని చిత్రబృందం ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. అంతేకాదు.. అఖిల్ సినిమాలో టైటిల్ సాంగ్ ని కూడా చిత్రబృందం తెరకెక్కించనుందని తెలుస్తోంది. ఈ పాట చిత్రీకరణ కోసం హైదరాబాద్ లో సెట్స్ కూడా వేస్తున్నారు. అంటే ఇప్పటికే టైటిల్ ఫిక్సయి ఉంది. దానిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. అఖిల్ ఈ పాటలో సరికొత్త మాస్ స్టెప్పులతో అదరగొడతాడని, మునుపెన్నడూ చూడని కొత్త యాంగిల్ అతడిలో కనిపిస్తుందని చెబుతున్నారు. అక్కినేని అఖిల్ నటించిన సినిమాల టైటిల్స్ ని పరిశీలిస్తే... అఖిల్, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ .. ఇవన్నీ క్లాసీ టైటిల్స్. తదుపరి - లెనిన్ - ని నిర్మాతలు అధికారికంగా ఫిక్సయితే ఇది కూడా ఇదే జాబితాలో చేరే అవకాశం ఉంది. నిజానికి లెనిన్ అనేది పవర్ ఫుల్ టైటిల్. చరిత్రలో - లెనిన్- అనే పేరుకు చాలా గొప్ప ప్రధాన్యత ఉంది. లెనిన్ అంటే కమ్యూనిజం, మార్క్సిజానికి సింబాలిక్. అందువల్ల ఈ టైటిల్ ఎంపిక ఆసక్తి రేకెత్తించేదే. కానీ అది కథకు లింకప్ అయి ఉండాలి.

ఈ చిత్రానికి మురళీ కిషోర్ అబ్బూరి (నందు) దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం యాక్షన్ షెడ్యూల్ శరవేగంగా పూర్తవుతోంది. అఖిల్ పై ఈ సీన్స్ తెరకెక్కిస్తున్నారని సమాచారం. అలాగే అఖిల్ పాత్ర గురించి అందిన లీకుల ప్రకారం.. అతడు చిత్తూరు యాసలో మాట్లాడతారని తెలిసింది. సీమ యాసతో పాటు, తిరుపతి లోకల్ కుర్రాడిలా అతడు మాట్లాడతాడట. శ్రీలీల ఇందులో కథానాయికగా నటించనుందని తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా దసరా బరిలో ఈ సినిమాని రిలీజ్ చేస్తారని కూడా టాక్ వినిపిస్తోంది.



సాక్షి మాలిక్ స్టైల్ మరియు గాంభీర్యం యొక్క పరిపూర్ణ సమ్మేళనం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com